విద్యార్థుల విదులు
—4-వ పేజీ

ధాన్యం ధరల పెంపకం ఇప్పట్లో లేదు
—3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

పసిఫిక్ యుద్ధగతి
—2-వ పేజీ

రాజమహేంద్రవరంలో ఇంజనీరింగ్ కళాశాల
—3-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. THURSDAY. 2nd August, 1945. No. 104. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

ఇండియా స్వాతంత్ర్య సంపాదనకు అమెరికా తోడ్పాటు

కొత్త బ్రిటిష్‌ప్రభుత్వ ఉపేక్షాభావం: బొంబై కాంగ్రెసువాదుల ఆశ్చర్యం

వేవెల్‌జరుపుచున్న వివిధరాష్ట్రాల గవర్నర్ల సమావేశానికి రాజకీయ ప్రాధాన్యం లేదా?

(ఆంధ్రపత్రిక విలేఖరి)

బొంబై, జులై 31 ఆగస్టు 1, 2-వ తేదీలలో న్యూఢిల్లీలో వైస్రాయి జరుపుతున్న వివిధరాష్ట్రాల గవర్నర్ల సమావేశానికి ఆట్లీ రాజకీయప్రాధాన్యం ఇవ్వడానికి క్షీణిస్తున్న ఢిల్లీ వ్యవహారాలను స్వయంగా తెలుసుకున్న ఒక ప్రముఖవ్యక్తి తెలియజేస్తున్నాడు. ఇతడు బొంబైకి ఇప్పుడే వచ్చినాడు.

నిన్నటి సమావేశభగ్నతను గురించి వివిధ భారతీయవర్గాలవారు ఏమనుకుంటున్నదీ వైస్రాయి ఇప్పటికీ గమనిస్తూనే వున్నట్లు తెలుస్తున్నది ఘూలాభాయి - లియాకత్ ఒడంబడికవిషయంలో లేచిన వివాదాన్ని కూడా వేవెల్ జాగ్రత్తగానే పరికిస్తున్నాడు.

కొత్త ఇండియామంత్రి నియామకంవిషయంలో బ్రిటిష్‌ప్రధాని ఆట్లీ అవలంబిస్తున్న ఉపేక్షవైఖరినిబట్టి, భారతసమస్యలను బ్రిటిష్‌ప్రభుత్వం సైతం ప్రధాన సమస్యలుగా భావించడంలేదని తెలుస్తున్నట్లు న్యూఢిల్లీలోని విజ్ఞులు అభిప్రాయపడుతున్నారట

భారతసమస్యను వేగిరం పరిష్కరించవలసిన అగత్యం వున్నప్పటికీ, కొత్త బ్రిటిషుప్రభుత్వం ఉదాసీనభావాన్ని ప్రదర్శిస్తున్నందుకు బొంబై కాంగ్రెసువాదులు ఆశ్చర్యాకితులవుతున్నారు

బొంబై శాసనసభ కాంగ్రెస్‌వారుల వైఖరి ఏవిధంగా వున్నదని ప్రశ్నించగా, ఒక కాంగ్రెస్ ప్రముఖుడు ఇలా అన్నాడు. "కేంద్రకార్యవర్గ పునర్నిర్మాణం విషయంలో కొత్త బ్రిటిషుమంత్రివర్గ అభిప్రాయ మేమిటో, వైస్రాయి అభిప్రాయ మేమిటో తెలియకుండా మనం ఏమి చెప్పబోయినా వృథాశ్రమ కాదా?"

న్యూఢిల్లీకి గవర్నర్ల చేరిక

న్యూఢిల్లీ, జులై 31 ఒక్కమద్రాసు రాష్ట్ర గవర్నరుతప్ప మిగతా గవర్నర్లందరూ న్యూఢిల్లీ చేరారు. లార్డు వేవెల్ 1, 2 వ తేదీలో జరిపే సమావేశంలో వీరు పాల్గొంటారు. ఈసభ రెండురోజులపాటు జరుగుతుందని తెలియుచున్నది.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

డా॥ సయ్యద్ స్థానే హుస్సేన్ నియామకం

పాట్నా, జులై 31 డా॥ సయ్యద్ మహమ్మద్‌గారి స్థానే అ. భా. జైమైతుల్-ఉలేమా అధ్యక్షులగు మౌలానా హుస్సేన్ అహమ్మద్ మదానీగారిని కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు వర్కింగ్‌కమిటీ సభ్యులుగా నియోగించరని నమ్మకముగా తెలియుచున్నది. డా॥ సయ్యద్ మహమ్మదుగారి రాజీనామా యిటీవల అంగీకరింపబడియుండెను. మౌలానా హుస్సేన్ అహమ్మద్‌గారు సిమ్లాలో జరిగిన కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభలకు ప్రత్యేకాహ్వానముపై హాజరైయుండిరి.

(అ. ప్రె.)

ఖైదీ వేలుముద్రలు తీసుకొను ప్రయత్నము

రెండవసారి భగ్నమైనది

లక్నో, జులై 31 సం॥ రా॥ ముల ఎసెంబ్లీ సభ్యులు సిబ్బన్‌లాల్ సాజ్జానాగారు గోరఖ్‌పూరు కుట్రకేసు సందర్భమున లక్నోజిల్లా జైలులో 10 సం॥ శిక్షనుభవించుచున్నారు. ఈ మాస ప్రారంభమున కొంత మంది అధికారులు వీరి వేలుముద్రలు తీసికొనుటకు రెండవ సారి ప్రయత్నించిరనిన్నీ, వారి ప్రయత్నములు విఫలమయ్యెననిన్నీ తెలియుచున్నది. సాజ్జానాగారు ప్రతిఘటించుటచే ఆవిషయముతటితో వదలివేయబడెను.

బొటనవ్రేలు ముద్రలు, వేలుముద్రలు, ఛాయాపటము పోలీసులకు యివ్వనిరాకరించినందులకై గత మే మాసమున సాజ్జానాగారిపై కేసు పెట్టియుండిరి కాని లక్నోనగర మేజస్ట్రేటు కేసును కొట్టివేసియుండెను. అ. ప్రె.

భారత పారిశ్రామికుల ఆశ

రాజకీయ స్వాతంత్ర్యం లేనిదే పారిశ్రామికాభివృద్ధి ప్రసక్తి అర్థరహితం

ఇండియా డాలరునిధిపై బ్రిటిష్ ఆధిపత్యం ఉండరాదని సూచన

వాషింగటన్, జూలై 31: భారతదేశమునకు రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యము లభించేటట్లు చేయడానికి అమెరికా తనప్రాపకమును వినియోగింపగలదని ఆశించుచూ నళినిరంజన్ సర్కార్, జి. డి. బిర్లా గార్లు నేడొక ప్రకటన చేసినారు.

భారతదేశమునకు రాజకీయస్వాతంత్ర్యము లభించనంతవరకూ భారతపరిశ్రమల అభివృద్ధినిగురించిన ప్రసంగములన్నీ వ్యర్థములనీ, అర్థరహితములనీ వీరు ఆ ప్రకటనలో స్పష్టము చేసినారు

అమెరికా ఇంగ్లాండుకు అధిక డాలరు మొత్తములను అప్పు పెట్టుననీ, అప్పుడు బ్రిటను భారత స్టర్లింగు నిలువను విడుదల చేయుననీ, ఆ పరిస్థితిలో భారతదేశం మూలవస్తువులను, యంత్రములను కొనుక్కొనవచ్చునని అచే ఇష్టము తమపగల ఆశ అనీ బిర్లాగారు ప్రకటించుచున్నారు.

స్టెర్లింగ్‌లపై బ్రిటిష్ కంట్రోలు అన్యాయము అక్రమము అయినదంటూ భారతదేశం డాలరు నిధి బ్రిటన్ మొత్తంలో చేరక విడిగా భారతదేశానికే ఉండాలని బిర్లాగారు సూచించుచున్నారు.

వెంటనే ఇది జరగకపోతే దారిద్ర్యము, వ్యాధులు అవిద్యలను తొలగించుటకు ఫలప్రదంకాగల ప్రయత్నములు చేయవీలుగాదని వీరు స్పష్టముచేసినారు. భారతదేశమునకు వెన్నెంటనే కావలసింది యంత్రసామగ్రి, ముడిపదార్థాలూ అని కూడా వీరు స్పష్టంచేసినారు

హరిజన్ త్వరలో వెలువడు అవకాశము లేదా!

వార్ధా, జూలై 31. కొన్ని పత్రికలలో ప్రకటితమైనట్లు, హరిజన్ పత్రిక త్వరలో వెలువడు అవకాశము లేదని యునైటెడ్ ప్రెస్ వారికి అధికారరీత్యా తెలియజేయబడినది. యు. ప్రె.

కార్మికవిజయ ప్రాధాన్యం

అంతర్జాతీయమైనట్టిదని పండిట్ నెహ్రూ అభిప్రాయం

స్వాతంత్ర్యవీరులకు జోహారులు

శ్రీనగర్, జూలై 31: "భారతస్వాతంత్ర్యసమరంలో—ముఖ్యంగా గత మూడుసంవత్సరాలలో—నానా బాధలూపడిన సోదరులందరికీ ఇవే నా జోహారులు. వారిత్యాగాలు వృథాపోవని నా విశ్వాసం."

అని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ యునైటెడ్ ప్రెస్ విలేఖరి ప్రదర్శింపగా తెలియచేశాడు. ఈవిలేఖరి పండిట్ నెహ్రూను కలుసుకోడానికి శ్రీనగర్ నుంచి కొంతదూరం కారులోనూ, కొంతదూరం గుర్రంమీద మొత్తం 30 మైళ్లు ప్రయాణంచేసి వనియారకమ్ జ్వలపడిచ్చింది. నెహ్రూ వనియారకమ్‌లో వున్నాడు. కాశ్మీరు సమీప హిమవత్పర్వత ప్రాంతములో వాహ్యాళికి బయలుదేరి నెహ్రూ ఆగస్టు 1 వ తేదీ నాటికి శ్రీనగర్ వస్తున్నాడు.

తన పర్యటనాన్ని గురించి నెహ్రూ ఇలా తెలియజేశాడు "కాశ్మీర్ ప్రాంతకొండ లోయలలో పర్యటనం ఎంతో హాయిగా గడిచినది. ఇల్లాంటి పర్యటనలంటే నాకు మహా సరదా. ఇలా యాత్ర చేయాలని ఎన్నాళ్లనుంచో అనుకుంటున్నాను. నా యాత్రకు వీలుగా అనేక సౌకర్యాలు కలుగజేసిన షేఖ్ మహమ్మద్ అబ్దుల్లాగారికి కృతజ్ఞుణ్ణి

నా స్వరాష్ట్రమైన యు. పి లో ఎంతో పనివుండగా సుందర దృశ్యాలను చూస్తూ కాలంగడపడం ఎంతస్వార్థంతో కూడుకున్న విషయమో ననిపిస్తుంది వచ్చేవారంలోను రాష్ట్రంలో స్వాతంత్ర్య వారోత్సవాలు జరగబోతున్నవి. ఇక కొన్నిరోజులవరకూ ఇక్కడ కొంత కార్యక్రమ మున్నది అందువల్ల యు. పి. రాష్ట్ర సహచరులకు నన్ను క్షమించవలసిందని కోరుకున్నాను.

కార్మికపక్షం విజయంవల్ల కైపెక్కిన టాంగావాలా

చర్నాకోలుతీసి పోలీసును నాలుగుబేకెను

లాహోరు, జులై 31 : రాకపోకలకు సంబంధించిన నియమ నిబంధనల నుల్లంఘించినందులకు ట్రాఫిక్ కనిస్టేబిలు ఒక టాంగావాలాను ఆటంక పరచెను. టాంగానడుపువాడు బ్రిటిషు లేబర్‌పార్టి విజయముగాంచినదిగదా యను నట్టి ఉత్సాహముతో చర్నాకోలుతీసి "కామ్రేడ్ ఆట్లీ అధికారములోనికి వచ్చినసంగతి నీకు తెలియదా? నీవు సరిగా ప్రవర్తించవలసియుండును" అని చెప్పి ఆ కానిస్టేబిలును తాడించెను. కానిస్టేబిలుకు బుద్ధిలా రావముగా గొప్ప గాయము కలుగజేసినందుకును అతని విధి నెరవేర్చకుండా చేసినందుకును టాంగా తోలువానిపై పోలీసులు చార్జిపెట్టిరి. యు. ప్రె.

ఫ్రాంకో ప్రభుత్వంపై నాయకత్రయ ఖండన?

పోట్స్‌డామ్ సభలో స్టాలిన్ పట్టుదల

[యునైటెడ్ ప్రెస్]

లండన్, జూలై 31. పోట్స్‌డాంలో ప్రస్తుతం జరుగుతున్న నాయకత్రయ సమావేశ సందర్భంగా వెలువడే ప్రకటనలో స్పెయినులో జనరల్ ఫ్రాంకో పాలిస్తున్న ఫాసిస్టుప్రభుత్వం పై అభిశంసన కూడా వుంటుందని ఇదివరకే ఒకవార్తవచ్చింది. జనరల్ ఫ్రాంకో ప్రభుత్వాన్ని ముగ్గురు అగ్రనాయకులు ఖండించడం అవసరమని చర్చిల్ ఈ సమావేశానికివచ్చిన మొదటిరోజు అలోచే మార్షల్ స్టాలిన్ పట్టుదలచూపినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం బ్రిటనులో చర్చిల్ ప్రభుత్వం పతనమై, కార్మిక ప్రభుత్వం వచ్చింది కాబట్టి, కొత్త ప్రధాని ఆట్లీ సమావేశానికి హాజరైనాడు కాబట్టి మార్షల్ స్టాలిన్ అభిప్రాయానికి మరి కొంత ఊతదొరికింది. సమావేశానంతరం నాయకత్రయ ప్రకటనలో ఫ్రాంకో ప్రభుత్వాన్ని మరి తీవ్రంగా ఖండిస్తారని అనుకోవచ్చు.

మాస్కో రేడియో ప్రకటన

"మాడ్రిడ్‌లో జరిగిన మంత్రివర్గ మార్పుల నాటకం ఆంతర్యం స్పష్టపడుతూనే వున్నది. స్పానిషుప్రభుత్వం నాటికీ, నేటికీ ఫాసిస్టు పద్ధతిలోనే వున్నది జర్మన్ సామ్రాజ్యవాదానికి ఆటపట్టుగానూ, యుద్ధ నేరస్థులకు అనేకమందికి ఆశ్రయంగానూ స్పెయిను వున్నది. హిట్లర్ మరణాలో చాలామంది స్పెయినులో వుంటున్నారు పిరనీస్ పర్వతాలకు ఆవలగా ఇంతమంది ఫాసిస్టులు వుండడం శాశ్వత ప్రపంచశాంతి భద్రతలకే పెద్ద ప్రతిబంధకంగా పరిణమించవచ్చు."

అగస్టు 10-28 తేదీల మధ్య జపాను యుద్ధ సమాప్తి

లాహోరు, జులై 31 "ఆగస్టు 10, 28 తేదీల మధ్య జపానుయుద్ధము అంతమగును. జపాను మిత్రమండలివారికి లొంగిపోవును. మిత్రమండలి సేనావారములకు బ్రహ్మాండమగు విజయము చేకూరును. శాంతి నెలకొనును' అని హిందూ జ్యోతిశ్శాస్త్రసంఘ కార్యదర్శి సోమ్యదేవ్ చెప్పుచున్నాడు. (యు ప్రె.)

స్వీడెనులో కొత్త సోషలిస్టు ప్రభుత్వం

స్టాక్‌హోం, జులై 31 అయిదున్నర సంవత్సరాల క్రిందట స్వీడెనులో మిశ్రమ మంత్రివర్గమొకటి ఏర్పడి ఇంతవరకును వ్యవహరించుచుండెను. ఈమిశ్రమ మంత్రివర్గమునకు పెర్ ఆల్బిన్ హాన్సనుగారు ప్రధానమంత్రిగాను, ఆల్బిన్ అండెనగారు విదేశాంగ మంత్రిగాను ఉన్నారు.

భారతగ్రామ సౌభాగ్యం

సాక్జేనా పంచవర్షప్రణాళిక

రెండులక్షలమంది ప్రచారకులు కావాలి

లక్నో, జులై 28. ఏడు లక్షల గ్రామములన్నూ నైతికముగానూ ఆర్థికముగానూ పునర్నిర్మాణము అయి స్వయం సమృద్ధము కావడానికిరెండు లక్షల మంది ప్రచారకులతో పనిసాగించే పంచవర్ష ప్రణాళికను కేంద్రశాసనసభా సభ్యులు మోహనలాల్ సక్సేనా తయారుచేసినాడు.

ఈ ప్రణాళికను గాంధీజీ నిర్మాణ కార్యక్రమానికి అనుగుణముగా సక్సేనా తయారుచేసినాడు. గాంధీమహాత్ముడున్నూ ఈ ప్రణాళికను గురించి యోచించడానికోసము ఒక ప్రతిని పంపించినాడు

ఈ ప్రణాళికలో ముఖ్యాంశాలు.

(1) గ్రామాలన్నీ స్వయంపోషకములు - స్వయం సమృద్ధములు - స్వయం కర్తృకములు అయ్యేట్లు పునర్నిర్మాణ

(2) పాఠశాలలు - పుస్తక భాండాగారములు - వయోజన విద్యాకేంద్రములు - మొదలయిన సంస్థలు స్థాపించి గ్రామాలలో అజ్ఞానాన్ని అవిద్యను - మాంద్యాన్ని పోగొట్టవలెను

(3) ప్రతి గ్రామములోనూ ఆస్పత్రీలున్నూ, మాతా శిశు సంరక్షణాలయాలున్నూ స్థాపించి వైద్యసహాయము చేయుచున్నూ గ్రామశౌచము కోసము పనిచేయుచున్నూ జరగవలెను.

(4) ఈకింది పద్ధతులతో ప్రతి గ్రామానికిన్నీ ఆదాయము పెంపుచేయవలెను.

(ఎ) ఆధునిక పద్ధతులలో భూములుసాగుచేయుట - ఆదర్శముగా ఉండే ఫారములు పెట్టుట - మంచి విత్తనాలు సరఫరా చేయుట - యెరువులు వ్యవసాయపనిముట్లు సరఫరా చేయుట పశుపోషణము అభివృద్ధి చేయుటనున్నూ చేయవలెను.

(బి) రైతులకోఆపరేటివ్ సంఘాలు పెట్టి పండించిన ధాన్యాన్ని అమ్మకము చేయడమున్నూ గ్రామానికి అవసరమైన వస్తువులను అమ్మకము చేయడమున్నూ జరగవలెను.

(సి) గృహపరిశ్రమలనూ చేతిపనులను పోషించడం పునర్నిర్మాణముచేసి రైతులకు అదనము ఆదాయముగా ఉండేట్లున్నూ నిరుద్యోగులకు బాగా ఆదాయము వచ్చేట్లున్నూ చేయవలెను.

(డి) గ్రామాలలో అనవసర ఖర్చులను లేకుండా చేయుటనున్నూ, గ్రామాలనుంచి యితరులు లాభము పొందకుండా చేయడమున్నూ చేయవలెను.

5. ఈ కింది పద్ధతులతో గ్రామీణ విజ్ఞానాన్ని పెంపు చేయవలెను.

(ఎ) పంచాయతీలను స్థాపించి అందరి ఏకమత్యముకోసమున్నూ పాటుపడవలెను. అన్నికులాలవారున్నూ ఏకముకావడానికి అవసరమయిన పనులను చేయవలెను.

(బి) త్రాగుడు మాన్పించవలెను. కోర్టు వ్యవహారాలకు పోకుండా చేయవలెను.

(సి) పల్లెటూరి పాటలు-ఆటలు చిత్రలేఖనము మొదలయినవాటిని పెంపుచేయవలెను.

ఈ ప్రణాళిక విషయములో సక్సేనా ఈవిధముగా చెప్పినాడు. "ఏ ప్రణాళిక అయినా జయప్రదము కావడానికి మనుష్యబలము అత్యావసరము. ఇటువంటి ప్రణాళిక ప్రకారము హిందూదేశము అంతటా పనిసాగించవలెననేట్లయితే అనేకమంది ఆత్మత్యాగము చేసిన ప్రచారకులు కావలసి ఉంటారు. అయిదు సంవత్సరాలలో ఈ పని అంతా సాగించడానికి రెండులక్షల మంది ప్రచారకులు కావలసి ఉంటారు. విదేశీ ప్రభుత్వమువారు యుద్ధానికి ఇరవై లక్షలమంది సైనికులను తయారు చేయగా జాతీయ ప్రభుత్వమువారు దేశసౌభాగ్యము కోసము అంతకు మూడులెట్లమందిని తయారు చేయవచ్చును. ఇండియాలో ఉన్న ఏడు లక్షల గ్రామాలనూ సుభిక్షము చేయడానికి రెండు లక్షలమందిని తయారు చేయడము అంత కష్టసాధ్యము అయిన విషయము కాదు.

మొదటిసంవత్సరము పదిహేనువేల మంది ప్రచారకులతో పనిసాగించవచ్చును మరుసటి సంవత్సరము ఆ సంఖ్యను రెట్టింపుచేయవలెను.

ఈ ప్రణాళికను కొనసాగేట్లు చేయడానికి ఈ కింది పద్ధతులలో ధనము సమకూర్చుకొనవచ్చును.

(ఎ) ఇందుకు ప్రతిగ్రామమునున్నూ సాలీనా రెండువందల యాభైరూపాయలు యియ్యవలెను. ఈ మొత్తములో మూడు వంతులు గ్రామానికే వినియోగము అవుతుంది.

(బి) పట్టణాలలోనూ నగరాలలోనూ వర్తకులదగ్గరనుంచిన్నీ నాటకశాలలు మొదలయినవానినుంచిన్నీ కొంత మొత్తము పోగుచేయవచ్చును.

(సి) కోఆపరేటివ్ సంఘాలనుంచిన్నీ యింకా వ్యాపార సంస్థలనుంచిన్నీ ఆదాయములోనుంచి కొంత భాగము తీయవచ్చును.

(డి) పదియాపాయలకున్నూ అయిదు రూపాయలకున్నూ యూరల్ సేవింగ్ సర్టిఫికేట్లు ఏర్పాటుచేసి వాటిమీదవచ్చే ఆదాయమున్నూ ఇందుకు ఉపయోగించవచ్చును

ఇందుకు కేంద్రములోనూ - రాష్ట్రాలలోనూ జిల్లాలలోనూ-తాలూకాలలోనూ దేశమంతటనున్నూ సంఘాలు పెట్టవలెను.

మొదటి సంవత్సరము 750 సంఘాలు స్థాపించవలెను. అనగా దేశములో ఉన్న మొత్తము 250 జిల్లాలలోనూ జిల్లా ఒకటి మూడు సంఘాలను పెట్టవలెను. మరుసటి సంవత్సరము ఆ సంఘాలను రెట్టింపు చేయవలెను.

కేంద్రములోనూ రాష్ట్రాలలోనూ జాతీయప్రభుత్వ స్థాపనముతో ఈప్రణాళికను ప్రారంభించవచ్చును. ఒకవేళ అది జరగకపోయినా మహాత్మాగాంధీజీ అధ్వర్యముతో ప్రజల సహకారముతో యీ పనిని ఆరంభించవచ్చును.

జమిందారీపద్ధతి తొలగిపోయి గ్రామస్థులు ఋణభారము తొలగిపోయి ధనము సమకూర్చుకొనవచ్చును.

(ఎ) ఇందుకు ప్రతిగ్రామమునున్నూ సాలీనా రెండువందల యాభైరూపాయలు యియ్యవలెను. ఈ మొత్తములో మూడు వంతులు గ్రామానికే వినియోగము అవుతుంది.

(బి) పట్టణాలలోనూ నగరాలలోనూ వర్తకులదగ్గరనుంచిన్నీ నాటకశాలలు మొదలయినవానినుంచిన్నీ కొంత మొత్తము పోగుచేయవచ్చును.

(సి) కోఆపరేటివ్ సంఘాలనుంచిన్నీ యింకా వ్యాపార సంస్థలనుంచిన్నీ ఆదాయములోనుంచి కొంత భాగము తీయవచ్చును.

(డి) పదియాపాయలకున్నూ అయిదు రూపాయలకున్నూ యూరల్ సేవింగ్ సర్టిఫికేట్లు ఏర్పాటుచేసి వాటిమీదవచ్చే ఆదాయమున్నూ ఇందుకు ఉపయోగించవచ్చును

ఇందుకు కేంద్రములోనూ - రాష్ట్రాలలోనూ జిల్లాలలోనూ-తాలూకాలలోనూ దేశమంతటనున్నూ సంఘాలు పెట్టవలెను.

మొదటి సంవత్సరము 750 సంఘాలు స్థాపించవలెను. అనగా దేశములో ఉన్న మొత్తము 250 జిల్లాలలోనూ జిల్లా ఒకటి మూడు సంఘాలను పెట్టవలెను. మరుసటి సంవత్సరము ఆ సంఘాలను రెట్టింపు చేయవలెను.

కేంద్రములోనూ రాష్ట్రాలలోనూ జాతీయప్రభుత్వ స్థాపనముతో ఈప్రణాళికను ప్రారంభించవచ్చును. ఒకవేళ అది జరగకపోయినా మహాత్మాగాంధీజీ అధ్వర్యముతో ప్రజల సహకారముతో యీ పనిని ఆరంభించవచ్చును.

జమిందారీపద్ధతి తొలగిపోయి గ్రామస్థులు ఋణభారము తొలగిపోయి ధనము సమకూర్చుకొనవచ్చును.

(ఎ) ఇందుకు ప్రతిగ్రామమునున్నూ సాలీనా రెండువందల యాభైరూపాయలు యియ్యవలెను. ఈ మొత్తములో మూడు వంతులు గ్రామానికే వినియోగము అవుతుంది.

(బి) పట్టణాలలోనూ నగరాలలోనూ వర్తకులదగ్గరనుంచిన్నీ నాటకశాలలు మొదలయినవానినుంచిన్నీ కొంత మొత్తము పోగుచేయవచ్చును.

(సి) కోఆపరేటివ్ సంఘాలనుంచిన్నీ యింకా వ్యాపార సంస్థలనుంచిన్నీ ఆదాయములోనుంచి కొంత భాగము తీయవచ్చును.

(డి) పదియాపాయలకున్నూ అయిదు రూపాయలకున్నూ యూరల్ సేవింగ్ సర్టిఫికేట్లు ఏర్పాటుచేసి వాటిమీదవచ్చే ఆదాయమున్నూ ఇందుకు ఉపయోగించవచ్చును

ఇందుకు కేంద్రములోనూ - రాష్ట్రాలలోనూ జిల్లాలలోనూ-తాలూకాలలోనూ దేశమంతటనున్నూ సంఘాలు పెట్టవలెను.

మొదటి సంవత్సరము 750 సంఘాలు స్థాపించవలెను. అనగా దేశములో ఉన్న మొత్తము 250 జిల్లాలలోనూ జిల్లా ఒకటి మూడు సంఘాలను పెట్టవలెను. మరుసటి సంవత్సరము ఆ సంఘాలను రెట్టింపు చేయవలెను.

కేంద్రములోనూ రాష్ట్రాలలోనూ జాతీయప్రభుత్వ స్థాపనముతో ఈప్రణాళికను ప్రారంభించవచ్చును. ఒకవేళ అది జరగకపోయినా మహాత్మాగాంధీజీ అధ్వర్యముతో ప్రజల సహకారముతో యీ పనిని ఆరంభించవచ్చును.

జమిందారీపద్ధతి తొలగిపోయి గ్రామస్థులు ఋణభారము తొలగిపోయి ధనము సమకూర్చుకొనవచ్చును.

(ఎ) ఇందుకు ప్రతిగ్రామమునున్నూ సాలీనా రెండువందల యాభైరూపాయలు యియ్యవలెను. ఈ మొత్తములో మూడు వంతులు గ్రామానికే వినియోగము అవుతుంది.

(బి) పట్టణాలలోనూ నగరాలలోనూ వర్తకులదగ్గరనుంచిన్నీ నాటకశాలలు మొదలయినవానినుంచిన్నీ కొంత మొత్తము పోగుచేయవచ్చును.

(సి) కోఆపరేటివ్ సంఘాలనుంచిన్నీ యింకా వ్యాపార సంస్థలనుంచిన్నీ ఆదాయములోనుంచి కొంత భాగము తీయవచ్చును.

(డి) పదియాపాయలకున్నూ అయిదు రూపాయలకున్నూ యూరల్ సేవింగ్ సర్టిఫికేట్లు ఏర్పాటుచేసి వాటిమీదవచ్చే ఆదాయమున్నూ ఇందుకు ఉపయోగించవచ్చును

ఇందుకు కేంద్రములోనూ - రాష్ట్రాలలోనూ జిల్లాలలోనూ-తాలూకాలలోనూ దేశమంతటనున్నూ సంఘాలు పెట్టవలెను.

మొదటి సంవత్సరము 750 సంఘాలు స్థాపించవలెను. అనగా దేశములో ఉన్న మొత్తము 250 జిల్లాలలోనూ జిల్లా ఒకటి మూడు సంఘాలను పెట్టవలెను. మరుసటి సంవత్సరము ఆ సంఘాలను రెట్టింపు చేయవలెను.

కేంద్రములోనూ రాష్ట్రాలలోనూ జాతీయప్రభుత్వ స్థాపనముతో ఈప్రణాళికను ప్రారంభించవచ్చును. ఒకవేళ అది జరగకపోయినా మహాత్మాగాంధీజీ అధ్వర్యముతో ప్రజల సహకారముతో యీ పనిని ఆరంభించవచ్చును.

(2 వ పేజీ చూడుడు)

పాట్స్‌డామ్ సమావేశం

ఈ వారంలో ముగిసిపోవచ్చు

బర్లిన్, జూలై 31: జనరలిస్సిమో స్టాలిను, అధ్యక్షుడు ట్రూమన్, ప్రధాని ఆట్లీ ఇవ్వాళ 33 గంటలసేపు సమావేశమైనారు ఇంతకుముందు ఇంతసేపు వారెన్నడూ సమావేశం కాలేదు.

రాత్రి చూస్తే నాయకత్రయం సమకట్టిన వ్యవహారం చెడినట్లు కన్పించినది. విదేశాంగ కార్యదర్శులు లేవు ఉదయం సమావేశమైనప్పుడు నాయకత్రయం చేయవలసిన ప్రకటన సాధ్యప్రతిని తయారు చేస్తారనీ లేవు మధ్యాహ్నం సమావేశంలో నాయకులు ముగ్గురూ ఆప్రతిపై సంతకాలు పెడతారనీ అనిపించింది ఇది జరుగుతుందని నిశ్చయంగా చెప్పడానికి వీలు లేదు.

అసలు ఈరాత్రితోనే సమావేశాలు సమాప్తం అవుతాయనుకొన్నారు. బ్రిటిషు ప్రతినిధివర్గం మారడంవల్లా, జనరలిస్సిమో స్టాలిన్ అనారోగ్యంవల్లా ఎంత ఆలస్యమయినో సరిగ్గా తెలియడంలేదు.

తెరచాటున పనిచేస్తున్న కార్యవర్గములు ముఖ్యంగా విదేశాంగ కార్యదర్శులు, పొద్దు పొద్దుటల తాము సమావేశమైనప్పుడు పైకి కనిపించేదానికంటే ఎక్కువ త్వరగా పనులు సాగిస్తున్నారనవచ్చు.

జనరలిస్సిమో స్టాలిన్ గడచిన రెండు రోజులూ అనారోగ్యంగా ఉన్నాడు. ఈ మధ్యాహ్నం సమావేశానికి ఆయన హాజరైనాడు.

ఆదివారం నాటి సమావేశంలో స్టాలిన్‌కు బదులు మోలొటావ్ పాల్గొన్నాడు. నిన్న సమావేశము జరగలేదు.

బ్రిటన్ కొత్త ప్రధాని అట్లీ శనివారం నాడు వచ్చాడు. ఆయన వచ్చినమీదట ఆ రాత్రే కాంఫరెన్సు సమావేశం జరిగింది. అంటే దీన్నిబట్టి చర్చిల్ నల్లిన తర్వాత సమావేశం పని ఏమీ ముందుకు పోలేదని తేలింది.

బ్రిటన్ విదేశాంగ మంత్రి బెవిన్, అమెరికా విదేశాంగ మంత్రి బైరన్స్, రష్యా విదేశాంగ మంత్రి మోలటావ్ ఆదివారం నాడూ, నిన్నూ కూడా ప్రాద్దున్నే సమావేశమైనారు.

జనరలిస్సిమో స్టాలిన్ అనారోగ్యం ముప్పేమీ లేదనీ, కొంచెం జలుబు చేసిందనీ, సమావేశం ఈ వారాంతంలో సమాప్తం కావచ్చుననీ అమెరికా అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాశాడు.

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా రోజురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.

వెల రు 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి.—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 31, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C D. T. Post Box 34, DELHI.

పంజాబులో నిషేధముల తొలగింపు

సిమ్లా జులై 30 ఉపన్యాసములు చేయరాదని యిటీవల నిరసాలనుండి విడుదలయైన 118 కాంగ్రెసువాగులపై జారీచేయబడియుండిన నిషేధపు టుత్తరువులు పంజాబు ప్రభుత్వమువారు రద్దుచేసిరని తెలియుచున్నది. ఇంకా 41 కి మీదట విధింపబడిన నియమ నిషేధములన్నియు తొలగింపబడినవి. తిక్కిన కేసులు విచారణలో నున్నవి. (అ. ప్రె)

ప్రకటన

ఖమ్మంమెట్టు లో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలకు వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ సి. హెచ్. లక్ష్మీనరశింహంగారిని శ్రీ పి. పాలంకయ్యగారిస్థానే మాన్యూస్ సంపరుగా ది 1-8-45 నుండి నియమించినాము.

* * *

సత్తెనపల్లి లో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలకు వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ కె. రాములుగారిని శ్రీ యం. రామకోటయ్యగారిస్థానే మా న్యూస్ వెండరుగా ది 1-8-1945 నుండి నియమించినాము.

మే నే జ రు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ బ॥ నవమి 1945 సం॥ ఆగస్టు 2 గురువారం

శు॥ న ప 2-41 కృ రా 12-16 వర్జ్యం ప 1-6 మొ 2-35 కు.

బ॥ దశమి ఆగస్టు 3 శుక్రవారం

శు॥ ద ప 12-20 రో రా 10-50 వర్జ్యం ప 3-18 మొ 4-43 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ బ॥ నవమి

గురువారము

కార్మికప్రభుత్వ తక్షణ కర్తవ్యం

బ్రిటన్‌లో కార్మికప్రభుత్వము ఏర్పడిన పక్షమున భారత రాజకీయ పరిస్థితులలో గొప్ప మార్పు ఏమైనా జరుగవచ్చునని భారతీయులు ఎవ్వరూ ఆశించియుండ నందున, కార్మిక ప్రభుత్వము ఏర్పడి వారమురోజులైననూ, ఇంతవరకూ ఏమీ జరుగనందుకు ఆశాభంగము పొందువారు ఉండరు. ఎన్నికల ప్రచార సందర్భమున ఎర్నెస్ట్ బెవిన్ "కార్మిక పక్షము అధికారములోనికి వచ్చిన వెంటనే ఇండియా కార్యాలయమును రద్దు చేసి, ఇండియా వ్యవహారములను అధినివేశ కార్యాలయమునకు మార్చివేసి, ఆచరణలో భారత దేశమునకు అధినివేశప్రతిపత్తి సంక్రమించులాగున చేసెదము." అని ప్రకటించియుండిరి. ఇంతలో ఆ ప్రకటన అక్షరాలా అమలు జరుగుతుందనిగానీ, అట్టి మార్పు వలన భారతదేశమునకు విశేష రాజకీయాధికారము లభించ గలదనిగాని భారతీయులు ఆశించి యుండలేదు. పదవీ స్వీకారము చేసిన వెంటనే కార్మిక ప్రధాని అట్లీ ఇండియా కార్యాలయమును ఎత్తివేయలేదని నిస్పృహ ఏర్పడనూ లేదు.

కార్మిక మంత్రివర్గము తక్షణము చేయవలసిన ముఖ్యకార్యములు, భారతదేశమునకు సంబంధించి, అనేకములు గలవు. ఇండియాచట్ట సవరణతో నిమిత్తము లేకనే వీటినన్నింటినీ చేయవీలగును. కాంగ్రెస్‌పై నిషేధమును తొలగించుటకు, ఇంకనూ కారాగారబద్ధులై ఉన్న రాజకీయ ఖైదీలను విడుదల చేయుటకు, 1942 సంఘటనల సందర్భములో ఉరిశిక్షలు విధింపబడిన నేరస్థుల శిక్షల రద్దుచేయుటకు ప్రత్యేక శాసనములు అవసరము లేదు. వెన్వెంటనే ఇందును గురించి ప్రకటన చేయుటకు బ్రిటిష్ ప్రధానికి అట్టి ప్రతిబంధకములును ఉండజాలవు. ఇట్లు సడ్డకొని తాపిగా ఇండియాసమస్య పరిష్కారమునకు వీరు పూనుకొనులోపున కొందరి ఉరిశిక్షలు అమలుజరుగ వచ్చునేమో కూడా.

రాజకీయ నిర్బంధితుల విడుదల వెంటనే జరుగకుండిన పరిస్థితులు విషమించ వచ్చునని రాష్ట్రపతి ఆజాద్ ప్రకటించియుండెను. ఉరిశిక్షల అమలు జరుపులు ఆపవలసిందని గాంధిజీ లార్డ్ వేవెల్‌కు వ్రాసినట్లునూ, ఆ ప్రకారము శిక్షల అమలును ఆపుచేయుచు ప్రభుత్వముత్వరలో ఒక ప్రకటన చేయవచ్చుననియు వార్తలు వెలువడినదాదాపు పక్షమురోజులైనప్పటికినీ, ఇంతవరకు ఏమియు జరిగియుండలేదు. అంతేగాక కాంగ్రెస్ నాయకుల యెడల, కాంగ్రెస్ సంస్థలయెడ అధికారుల ధోరణి ఏమీ మార్పు చెందినట్లు కన్పించదు.

భారత రాజకీయ ప్రతిష్టంభనమునకు మరో ప్రయత్నము ఏమి చేయ సంకల్పించినన్నూ, అట్టి ప్రయత్నము ఫలప్రదము కావలెనన్న, బ్రిటిష్ కార్మికపక్షంయెడ భారతీయులకు గల సానుభూతి నిలువవలెనన్న, ప్రభుత్వము వెంటనే కాంగ్రెస్‌పై నిషేధమును తొలగించుచు, ఉరిశిక్షల రద్దు చేయుచు, రాజకీయఖైదీలనందరినీ—ఎట్టివిచక్షణలేక—విడుదల చేయుచుఉత్తరువులు చేయవలెను. కార్మిక ప్రభుత్వము ఈ కనీసపు పనులనైనా చేయునా?

జపాన్ నౌకాదళ విధ్వంసం

టోకియో ప్రజల ప్రమాదస్థితి

పసిఫిక్ యుద్ధగతి

లండను, జులై 31. హూగ్లీనదీ ముఖం వద్ద శత్రునావలు చేరుకొని కలకత్తా సరిహద్దుల మీదికి గుండ్లను ప్రేలిస్తే యేవిధంగా నుండునో జపాను నడిగడ్డకు సమీపంగా వ్యవహరిస్తున్న మిత్రనావల దబ్బలవల్ల టోకియో ప్రజలు అట్టి ప్రమాదస్థితిలోనే యున్నారని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

అడ్మిరల్ హాల్సే తృతీయ నౌకాదళానికి చెందిన అమెరికను డిస్ట్రాయర్లు యీవాళ ఉదయం టోకియో ముఖద్వారం వద్ద గల సురుగా గల్ఫులోకి వెళ్లి జపాను ముఖ్యపట్టణానికి 25 మైళ్ల దూరంలో మాత్రమే గల షిమిజూ రేవును షుట్టడించినవి ఇది అడ్మిరల్ హాల్సే నౌకాదళం యొక్క ఏడవ షుట్టడి.

మిత్రనావలు అయిదు నిమిషముల లోగా 90 గుండ్లను ప్రయోగించి హార్బరులో గల ఒక పారిశ్రామిక కేంద్రం మీద సూటి దెబ్బలు తగిలించినవని జపాను వార్తాసంఘం తెలిపింది.

అమెరికా తృతీయ నౌకాదళంలో విశేషభాగమున్నూ వాటికి తోడుగా నుండిన బ్రిటిషు విమానవాహక నావలున్నూ విశేషంగా దాడులకు గురియైన హోన్షూకోస్తాకు సమీపంలోనే యింకా ఆగి ఉన్నవని నమ్మబడుచున్నది. జపానువారి అందనా ప్రకారం అడ్మిరల్ హాల్సే నౌకాదళంలో 14 విమానవాహక నావలు కూడా యున్నవి.

54 శత్రునావల ముంపు

బ్రిటిషు, అమెరికను నౌకావాహక విమానాలు గత శనివారం జపానుదీవుల మట్టూ శత్రునావలపై జరిపిన భీకరమైన దాడుల ఫలితాలను అడ్మిరల్ నిమిట్జు కార్యాలయం యీదినం యీలా ప్రకటించింది.

జపాను నావలు 54 పైగా మునిగినవని 90 నావలకు పైగా దబ్బతిన్నవని ఆ ప్రకటనలో కలదు. 212 జపానువిమానాలు నష్టమైనవి. ఈవ్యవహారంలో మనవారు 27 అమెరికను విమానాలను 8 బ్రిటిషు విమానాలను గోల్పోవలసివచ్చింది ఇంకా కొన్ని షుట్టడులు జరపటానికి మిత్రనౌకాదళం అక్కడే ఉంటూ ఉండగనే జపాను నగరాలను ఖాళీచేయమని ప్రజలను హెచ్చరించే సుమారు 7½ లక్షల కరపత్రాలను 12 జపానునగరాలపై 6 గాలికోట విమానాలు వర్షించాయి.

జపాను మీద యీవల జరిగిన గాలికోట విమానాల దాడులు న్యూగినీ మట్టుయమా అనే ముఖ్యమైనవి రేవు 73 పాక్షు స్వాధీనమైందనీ, నగోయాకు 13 మైళ్లు ఆర్మీయున్న హోంకా అనే స్థలంలో సంపద్ధ విమానోత్పత్తి వాట్ట 11 2 వాలు ఎ డైరెక్టు యీరోజు స్వాధీనంలో నెనిజ. (రాయిటరు.)

జపాన్ చక్రవర్తి భవిష్యత్తు

అగ్రరాజ్యాల అభిప్రాయ భేదాలు

లొంగుబాటూ షరతుల గురించి వివాదం

వాషింగుటను, జులై 31 జపాన్ చక్రవర్తి హీరోహిటోను ఏవిధంగా చూడాలన్న విషయంలో మిత్రరాజ్యాలలో తీవ్రమైన భేదమున్నయనీ, పోట్స్‌డామ్‌నుంచి జపాన్‌కు అందచేయబడిన అంత్యసందేశంలో జపాన్ చక్రవర్తి ప్రసక్తిగానీ, రాజరికం ప్రసక్తిగానీ ఏమీలేకపోవడానికి ఈ విభేదాలే కారణమనీ అమెరికా అసోసియేటెడ్‌ప్రెస్ విలేఖరి వ్రాశాడు.

ఈ విభేదాల ఫలితంగా తమ చక్రవర్తిని రక్షించుకొనే అవకాశం జపాన్ వారికి చిక్కింది. ఏమైనా, ఎట్లాగూతప్పని పతనాన్ని పెట్టుకుంటూ రావడంవల్ల జపాన్ వారు తమకువచ్చిన అవకాశాన్ని జారవిడుచుకొంటున్నారని అమెరికా అధికారవర్గం భావిస్తున్నది.

జపాన్ ప్రధాని సుజుకీ, అంత్యసందేశాన్ని నిరాకరించినది ఇంకా ఏమైనా చేద్దామనే నంటున్నారు. అందువల్ల జపాను ఇప్పట్లో లొంగిపోతుందన్న ఆశ సన్నగిల్లుతున్నదనికూడా అంటున్నారు. ఐనా జపాన్‌పై మిత్రవిమానాల ప్రచండదాడులనూ, ఆ దేశంలోనే యుద్ధం ఆపివేయాలనే వారున్నారన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొంటే త్వరలో జపాన్ త్వరలోనే లొంగిపోతుందన్న ఆశ కొందరిలో లేకపోలేదు.

వివిధ దృక్పథాలు

జపాన్‌లో అరాజకం, నియంతృత్వం ఏర్పడకుండా చక్రవర్తిని ఉంచాలని బ్రిటిషువారు అభిప్రాయపడుతున్నారు.

చైనావారేమో జపాన్ చక్రవర్తిని యుద్ధనేరగాండ్లలో అగ్రగణ్యుడుగా ఎంచాలంటున్నారు.

అమెరికావారు- అదీ ఇదీ కాకుండా జపాన్‌వారు తమకు నిజంగా చక్రవర్తి కావాలనుకొనేట్లయితే వారివాంఛ నెరవేరే అవకాశం ఉండాలంటున్నారు ఆస్ట్రేలియా అసలు అమెరికా అధికారులలోనే ఏకాభిప్రాయం లేనట్లు కనపడుతున్నది.

ఆస్ట్రేలియా అసంతృప్తి

ఇదిట్లా ఉండగా ఆస్ట్రేలియా వారేమో లొంగుబాటు షరతులు చాలా తేలికగా ఉన్నాయని అసంతృప్తి వెల్లడిస్తున్నారు

జపాన్‌వారికి పరిపాలనా స్వాతంత్ర్యం, మతస్వేచ్ఛ ఉంటుందన్నప్పటికీ, నాయకత్రయం సూచించిన షరతులు కఠినంగానే ఉన్నాయని ఇక్కడి అధికారవర్గాభిప్రాయం.

పోట్స్‌డాం షరతులు: ఆస్ట్రేలియా అసమ్మతి

సిడ్నీ, జులై 31 బ్రిటన్, అమెరికా చైనా ప్రభుత్వాలవారు తమను సంప్రతించకుండానే జపానుకు లొంగుబాటు షరతులు సూచించినందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వము అసమ్మతి తెలిపినది. దానిమీదట ఇకముందు జరిగే ముఖ్య నిర్ణయాల సందర్భంలో ఆస్ట్రేలియాను సంప్రతిస్తామని హామీ వచ్చింది. ఇందుకు ఆస్ట్రేలియా సంతృప్తి చెందినది.

సిట్టాంగ్ ప్రాంతంలో పోరాటం

శత్రువుకు అపారనష్టం

క్యాండి, జులై 31 మాండలే రంగూనురోడు సిట్టాంగ్‌నది మధ్యప్రదేశంలో శత్రుబలాలకు యింకా అపార నష్టాలు కలుగుతున్నాయని నేటిఆగ్నేయ ఆసియా యుద్ధ కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. ఇప్పటివరకు శత్రుసైనికులు 6000 పైగా నిహతులైనట్లును 600 మంది ఖైదీలైనట్లును లెక్క తేలినది

ఖ్యా అనేచోటికి 10 మైళ్లు ఆగ్నేయంలో గల ఒక గ్రామమునందు 300 శత్రుసైనికులతో భారతీయసైనికులు పోరి శత్రుసైనికులను పందిమందికిపైగా చంపినారు అక్కడికి 8 మైళ్లలో ఒక గ్రామమునందున్న శత్రుసైనికులను మనవారు తరిమివేశారు. అ. ప్రె.

క్వాంగ్సీలో జపాన్‌సేనల తిరోగమనం

చుంకింగ్, జులై 31 కాంగ్సీ రాష్ట్రమందలి అక్కడక్కడ చెదరిపోయియున్న జపాన్ బలాలు తమ ప్రధాన శిబిరమగు రాజధాని పట్టణమైన నాంచాంగ్ వైపు ఉపసంహరిస్తున్నాయని రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

నాలుగురోజుల క్రింతో యీక్రమిందు కొన్నట్టి నాంచాంగ్‌కు వైపునకు పంద మైళ్లలో నున్న వాంట్‌పై అనే స్థలము జపానువారి పక్షపు భాగ చేశారు అక్కడికి యీకార్యంలో గల ఇఫెంగ్ అనే చిన్నపట్నం యింకా జపానువారి వశం లోనే ఉంది కాని అక్కడి నుండి తూర్పుగా ఎక్కువగున్న శత్రుబలాలు వెనుకంజ నిరోధించగలరని యనుకొన్నారు. (రాయిటరు)

కొత్త అమెరికన్ పోరాట విమానం

వాషింగుటన్, జులై 31 "మూటింగ్ ఫ్లైట్" అనే నూతనరకం అమెరికను పోరాట విమానం యిప్పుడు పరిశీలనలో నున్నదనీ, దీనిచేత నాలుగు వేల మైళ్లు ఎగురగలదనీ, ఇందులో 8 మైళ్ల ఎత్తున ఎగురనలదనియు అందులో 6 మంది సిబ్బందియు ఉండవలెననియు ఆయన చెప్పారు. రాయిటరు.

వేవెలు సూచనలు

భిన్నపక్షాల పట్టుదలలు

లండన్, జులై 31

పూర్వము కలకత్తా స్టేట్స్‌మను పత్రికకు సంపాదకుడుగా పనిచేసియుండిన వాల్ ఫ్రెడ్ పాట్సనుగారు "గ్రేటు బ్రిటను అండ్ ది యిస్టు" అనేపత్రికలో యిలా వ్రాశారు

వేవెలుప్రభువు చేసినసూచనలను ఆంగీకరించవలెనంటే ఆయాపార్టీలవారు తమ పట్టుదలలను వదులుకోవాలి.

పాకిస్తానువిషయమై మరొకప్పుడు ఆలోచించవచ్చుననేయెడల అందుకు సిన్నాసాహెబు ఒప్పుకోగలడా? మహమ్మదీయులతో సమ ఉజ్జీగా హిందువులకు సభ్యత్వస్థానములను యిస్తామంటే హిందూ మహాసభ అంగీకరిస్తుందా? జపాను వారిని యెదిరించుటకు సాత్విక నిరోధపద్ధతినే అవలంబించవలెననే దీక్ష గాందీ వదులుకుంటాడా?

ఇతర రాజకీయ నాయకులకులే నటువంటి రాజకీయ పరిజ్ఞానం లేనాకు ఉన్నది. తాత్కాలిక ప్రభుత్వము నేర్పాటు చేసే సమయంలో పాకిస్తాను విషయమై వాద్దానములను యివ్వవలసినదిగా అడుగ.దలంచుకోలేదు.

జపానుతో యుద్ధం జరుగుచున్నది. ఈ సమయంలో కొత్త అధికారములను స్వీకరించే కార్యవర్గ సభ్యులు పూర్తిగా వైస్రాయికి తోడ్పడాలి. ఇటువంటి జవాబుదారీగల అధికారములను నిర్వహించుటయందు కాంగ్రెసు నాయకులకు ఇతరులలో అనుభవంలేదు. అట్టి అనుభవం గడించుటకు అవకాశము వస్తే అట్టి అవకాశములు తమకు అక్కరలేదని నిరాకరించారు అందువల్లనే కార్యవర్గంలో చేరి కాంగ్రెసు నాయకులు పూర్తిగా తనకు తోడ్పడగలమనే ప్రమాణం చేయవలెనని వేవెలు ప్రభువు కోరుతున్నాడు.

అమెరీ విచారం!

ఇండియా కార్యాలయాన్ని వదులుతున్నందుకు

లండన్, జులై 31 తన స్వంత కాగితాలు తీసుకుపోవడానికిగాను అమెరీ గత వారాంతాన ఇండియా కార్యాలయానికి ఆఖరుసారి వెళ్లాడు ఆ కార్యాలయంలో పనిచేస్తున్న తన సహోద్యోగులకు వీడ్కోలు చెబుతూ, కరస్పర్శ చేశాడు. "ఇండియా కార్యాలయాన్ని వదలినళ్లవలసివచ్చినందుకు అమెరీలో విచారం కనిపించింది" అని తెలుస్తున్నది.

అమెరి ఇండియామంత్రి గాకపూర్వం "బీచామ్స్ పిల్స్ లిమిటెడ్" కంపెనీకి డైరెక్టరుగా వుండేవాడు. ఇండియామంత్రి పదవి లభ్యంకాగానే దాన్ని వదులుకున్నాడు. ఇప్పుడు తిరిగి ఆ డైరెక్టర్ పదవిని స్వీకరిస్తాడని తెలుస్తున్నది. (యు. ప్రె.)

లండను రేవులో 1500 పనివాండ్ల సమ్మె

కార్మికులకుబదులు సైనికులు పనిచేస్తున్నారు

లండను, జులై 31 లండను రేవులో 1500 రేవు పనివాండ్లు జీతబత్తెములతగాదా మూలంగా సమ్మెచేశారు. 9 వారాల నుంచి సమ్మెసాగుచున్నది సుమారొక 15 దినములనుండియు రేవులోని కొన్ని ఓడల నుండి సరకులను దింపేవారు లేకుండా ఉన్నారు. అందువల్ల అత్యంతావశ్యకములైన సరకులను కొన్నింటిని దింపుటకై 300 మంది సైనికులు నేడు రేవులోనికి వెళ్లారు.

ఇంగ్లాండులోని రైల్వేల పనివాండ్లకు జీతం నష్టంలేకుండా సంవత్సరానికి 12 రోజులు సెలవుకావలెననియు వారానికి 40 గంటల పనిమాత్రమే ఉండవలెననియు క్రొత్తగా కలిగిన ప్రమాణములను నిర్ణయించవలెననియు కోరుచున్నారు. ఆ విషయమై లండనులోని ఒక హోటలులో కార్మికసంఘ నాయకులతో కలిసి బ్రిటిషు రైల్వేల మానేజర్లు నిన్న మాట్లాడుచుండిరి. ఈ సంప్రతింపులు ఒంకొంతకాలము జరుగవలసియున్నవి ఈ సంప్రతింపులవల్ల సమాధానమేర్పడనియెడల ఇంగ్లాండులోని 5 లక్షల రైల్వే కార్మికులు దేశమంతటను పెద్ద సమ్మె సాగిస్తారు.

లోనే ఉంది కాని అక్కడి నుండి తూర్పుగా ఎక్కువగున్న శత్రుబలాలను వెనుకంజ నిరోధించగలరని యనుకొన్నారు. (రాయిటరు)

కొత్త అమెరికన్ పోరాట విమానం

వాషింగుటన్, జులై 31 "మూటింగ్ ఫ్లైట్" అనే నూతనరకం అమెరికను పోరాట విమానం యిప్పుడు పరిశీలనలో నున్నదనీ, దీనిచేత నాలుగు వేల మైళ్లు ఎగురగలదనీ, ఇందులో 8 మైళ్ల ఎత్తున ఎగురనలదనియు అందులో 6 మంది సిబ్బందియు ఉండవలెననియు ఆయన చెప్పారు. రాయిటరు.

బర్మా కాందిశీకుల స్థితి

అన్నసత్రాలు తిరిగి పెట్టవలెను

యన్.జి. రంగాగారి అభిప్రాయము

విజయనగరం, జులై 30 బర్మా కాందిశీకులు బాహుళ్యంగా ఉన్న తెక్కలి తాలూకా గ్రామాలకు, తదితర గ్రామాలకు శ్రీయన్. జి. రంగాగారు వోయి అక్కడి సంగతి సందర్శాలు విచారించారు. ఆ ఊళ్ళు మావివచ్చిన మీదట మాట్లాడుచూ అక్కడి అన్నసత్రాలను మూసివేయడము తొందరపడి చేసిన పని అన్నారు. కాందిశీకుల ఆశ్రితులు ముదుసళ్ళు, రోగులు మున్నగువారు అన్నంలేక వైద్యోపచారం లేక నిస్సహాయులుగా ఉన్నారు. కనుక సర్కారువారు తిరిగి అన్నసత్రాలు వెంటనే పెట్టవలెనని రంగాగారు చెప్పారు.

తిండి పంటల తరుగు

పత్తికొండ, జులై 28 తిండికి తక్కువైనను ధనము సమృద్ధిగా సంపాదించవలెననే ఆశపెరిగి రైతులు నూటికి 75 ఎకరాలు వేరుసెనగ వేసినారు భూమిలో సగపడతిండి పంటలు పండించవలెనని సర్కారువారు నిర్బంధించవలసినది. పుష్యమికార్తె ప్రవేశించినది మొదలు వారంపైగా వర్షాలు హెచ్చుగా కురుస్తూ పొలాలకు పోయి కొద్ది వేసుకొనే వీలు లేక అదును తప్పుతున్నది. వేరుసెనగ మాత్రం బాగున్నది. జొన్న సజ్జపైరు చెడుచున్నవి. ఈప్రాంతం ప్రజలకు తగినంత తిండి ధాన్యము దొరకదనేది ఖండితముగా చెప్పవచ్చును. కరవు ఏర్పడునేమో అనే భయంకలదు.

వాడుక పదార్థాల సరఫరా

బళ్ళారి, జులై 28 హూస్పేటనుండి 1000 బస్తాల మేలురకపు బియ్యం బళ్ళారికి తెప్పించి యొక్కవధర అచ్చుకో గలవారికి అమ్ముటకు నిన్న కలెక్టరు ఆర్. డి. పాల్ గారి అధ్యక్షతను జరిగిన బిల్లా ఆహార సమితి సమావేశములో తీర్మానించారు. ఇనుప మడకలు తన వద్ద కలవని వ్యవసాయాధికారి తెలిపాడు. సరకుల పంపకం గ్రామాలలో సహకార సంఘాల ద్వారా జరగాలని హెచ్. లింగారెడ్డిగారు ప్రతిపాదించగా ప్రతి గ్రామంలోని సహకార సంఘం ఏర్పరిస్తే అన్యాంతరం ఏమీ లేదనిన్నీ, లేకపోతే సహకారసంఘమున్న ఊరికి యితర పల్లెలవారు పోవలసి వస్తుంది కనుక చిల్లర అంగళ్ల ద్వారానే పంపకం చేయడం సమంజసమనిన్ని కలెక్టరు తెలిపాడు.

116 బస్తాల బియ్యం స్వాధీనం ఐంది

చీరాల, జులై 28: ఇంటూరు నుంచి ఉప్పలపాడుకు కొందరువర్తకులు లైసెన్సు లేకుండా బియ్యం బస్తాలను తీసుకు వెళుతున్నారని తెలిసి, చీరాలఅసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసరు ఉప్పలపాడులో 8 ఇండ్లను, 12 బొగాకు టారన్లను సోదాచేశారు రెండు ఇండ్లలో 44 బస్తాల బియ్యం పట్టుకున్నారు. ఆ పూరి పొలాల్లోని గడ్డి కొరాల్లో బియ్యం బస్తాలు 72 కనబడినవి. మొత్తం 116 బస్తాల బియ్యాన్ని పట్టించుకొని ఆఫీసరు ఆ పూరి గ్రామసరసపట్టి ఉంచారు. ఇంకా దర్యాప్తు జరుగుతున్నది.

దేశభక్తునికి సన్మానం

జెజవాడ, ఖాదీ గ్రామపరిశ్రమల ప్రదర్శనావరణంలో అయ్యదేవర కాళేశ్వరరావుపంతులుగారి అధ్యక్షతను దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారికి సన్మాన సభ జరిగినది. దేశభక్తులు ఆంధ్రరాష్ట్రోద్యమానికి పితామహులని అధ్యక్షులు చెప్పారు. ఖద్దరు ఉద్యమానికి దేశభక్తులు చేసిన అమోఘమైన సేవను ఉద్గ్రథించారు. అనేక సంస్థలవారు దేశభక్తునికి పూలమాలలు, ఖాదీమాలలు వేశారు ఖాదీ వస్త్రాలతో పూజచేశారు. దేశభక్తులు, కాంగ్రెసుకూ తమకూగల బాంధవ్యాన్ని చెప్పారు. ఖద్దరు ప్రాముఖ్యాన్ని వివరించారు. అందరూ ఖద్దరు కట్టాలి పడకాలి అని ప్రబోధించారు.

ఆపిమట దుర్గిణమ్మగారు ఎన్నో సమావేశాన్ని గూర్చి ముచ్చటించారు.

ఈ 26 న బసవరాజు రంగశాయిగారి అధ్యక్షతను సభ జరిగింది క్రొవ్విడి లింగరాజు, దేశబాంధవి దువ్వూరి సుబ్బమ్మగార్లు కాంగ్రెసు కార్యక్రమం, నిర్మాణ కార్యక్రమాలను గురించి ఉపన్యాసాలు చేశారు బాపట్లవ్యవసాయకళాశాల బుర్రకథ నెప్పారు. సంగీతచేరీ జరిగింది.

ట్రూమన్, జార్జిరాజుల సమావేశం?

లండన్, జులై 30 ప్రెసిడెంటు ట్రూమన్ జార్జిరాజు ఇద్దరు సమావేశమయి అట్లాంటిక్ యుద్ధానికి సర్వాధికారులు అయినవి ట్రూమన్ స్వదేశం తిరిగిపోకూ, కొన్ని గంటలసేపు లండనులో ఆగవచ్చు అనియు ప్రయాణం చేసే యుద్ధనౌక లండనులో కొంతసేపు ఆగుతుంది. రాజు అతనికి భక్షణ కలుపుతుందట.

లవాల్ అరెస్టు

అమెరికన్ సైనికుల అధీనంలో ఖైదీ

లండన్, జులై 31 యుద్ధంలో జర్మనీయే గెలవాలని బాహాటంగా చెప్పిన ఫ్రెంచి రాజకీయవేత్త, విచి ప్రభుత్వ మాజీ ప్రధాని పీరీ లావాల్ ఇవ్వాళ మిత్రమండలికి ఖైదీగా చిక్కాడు అతణ్ణి ఆస్ట్రియాలోని అమెరికా సేనలు అరెస్టు చేశాయి

పీరీ లావాల్ భార్యతో ఇవ్వాళ పొద్దున లింజ్ సమీపంలోని హోర్నింగ్‌లో దిగాడనీ, అక్కడి అమెరికా సైనికాధికారులు అతణ్ణి అరెస్టుచేసి, ఆవిషయాన్ని ఫ్రెంచి ప్రధాన కార్యాలయానికి తెలియచేశారనీ ఫ్రెంచి వార్తా సంస్థ ఒక వార్త ప్రకటించింది.

గడచిన 24 గంటలలో లావాల్‌ను గురించి, బార్సెలోనానుంచి బయలుదేరాడనీ, ఇటలీలో దిగాడనీ ఈవిధంగా ఎన్నో వదంతులు వినవచ్చాయి. అతణ్ణి అరెస్టు చేసేందుకు ఫ్రెంచి పోలీసులు దాదాపు అన్ని విమానాశ్రయాలలోనూ కాచుకొని కూర్చున్నారు. ఆఖరికి అతడు ఆస్ట్రేలియాలో అరెస్టయాడన్నవార్త వచ్చింది.

అమెరికా సైనికవర్గానికి చెందిన జనరల్ జాన్‌కోవ్‌లాండ్ లావాల్‌ను లింజ్ నుంచి తీసుకొచ్చి ఫ్రెంచి ప్రాంతంలో వదిలిపెట్టాడు.

అమెరికన్లకు లొంగాలని ఉద్దేశం

ఇవ్వాళ ఫ్రెంచివార్తాసంస్థ ఇంకొక వార్త ప్రకటించింది లావాల్‌ను స్పెయిను నుంచి వెళ్లగొట్టారనీ, అందుకు అతడు చాలా అసమ్మతి తెల్పాడనీ, ఆఖరికి ఫ్రెంచి గార్డులోని అమెరికన్లకు లొంగిపోతానన్నాడనీ ఆ వార్తలో ఉంది. రాజకీయ కారణాలవల్ల పారిపోయి వచ్చినవారికి ఆశ్రయం ఇవ్వకూడదని స్పెయిన్ నిర్ణయించిందనీ, అందువల్లనే స్పెయిన్ ప్రభుత్వం లావాల్‌ను వెళ్లిపోవలసిందని కోరిందనీ తెలుస్తున్నది.

లావాల్ స్పెయిన్ ప్రభుత్వాన్ని చెడామడా తిడుతూ, ఉద్రేకంతో ఉన్నాడట.

ఫ్రెంచిరాష్ట్రీయకోర్టువారు లావాల్‌కు ఇదివరకే మరణశిక్ష విధించారు అతడు ప్రొవెన్సే ఇప్పుడు మార్షల్ పెటాను విచారిస్తున్న హైకోర్టువారు అతణ్ణికూడా విచారిస్తారు.

లావాల్ పట్టుబడడంవల్ల పెటా విచారణ సందర్భంలో అతణ్ణి సాక్షిగా తీసుకొస్తారనీ, అందువల్ల విచారణ మరికొన్ని రోజుల జరుగవచ్చునని అనుకొంటున్నారు.

బొగ్గు, ఇనుం కంపెనీల వాటావిలువ తగ్గుదల

లండన్, జులై 31 పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని సామెత. బ్రిటనులో కార్మికప్రభుత్వస్థాపన ఫలితం ఇప్పటికే కనిపిస్తున్నదని ఇండియన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు బొగ్గు, ఉక్కుపరిశ్రమలను కార్మిక ప్రభుత్వం జాతీయం చేయవచ్చు ననేనూదిన ప్రచారమవుతున్నది కాబట్టి ఆయా పరిశ్రమలకు సంబంధించిన కంపెనీల షేర్ల విలువ (స్టాక్ ఎక్స్ఛేంజిలో) పడిపోయింది

(యు. ప్రె)

గ్రామ సౌభాగ్యం

(1 వ పేజీ తరువాయి)

పడుచున్నారు ఇవన్ని విప్లవకరములయిన మార్పులు. ప్రజాప్రభుత్వము స్థాపనము కాగానే యింతటిమార్పులు రావడానికి అవకాశములేదు. అందువల్ల యీ మార్పులను గురించి యీ ప్రణాళికలలో చెప్పలేదు. ఈ ప్రణాళికవల్ల రాజకీయముగానూ సాంఘికముగా నైతేన్యము రాకతప్పదు. ఇందువల్ల వెంటనే భూమి అమరికలలో రావసిన మార్పులన్నిటికిన్నీ అవకాశములు ఏర్పడుతవి

కాంగ్రెస్ సేవకుల దళము

యేర్పరుప మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖుల నిర్ణయము

పూనా, జులై 31 మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖుల సభ నేడిక్కడ జరిగెను. సభకు శ్రీ శంకరదేవు, శ్రీ బి. జి. ఖేరుగారు వారు 70 మంది విచ్చేసిరి. తమ యూవతక్కలమును, యూవచ్చక్తులను కాంగ్రెస్ సేవకు వినియోగించుటకు నొకదాని ఏర్పరుప సభవారు నిశ్చయించిరి సభలో 300 మంది సభ్యులయిరి. ఇకపైన స్వార్థ విరహితులుగా సేవ చేసిన మహారాష్ట్ర కాంగ్రెసు నాయకులు, శంకరరావు దేవు, శ్రీ ఖేరు, గాడ్గిల్ ప్రభృతులు దీనిలో సభ్యులగ్రావుందురు. కాంగ్రెసు కార్యక్రమము యిరవరకు కంటె యధేచ్ఛగా కష్టపడుతూ నిర్వహించుటయే ఈ సంస్థ కార్యక్రమమని గాడ్గిల్ గారు తెలిపి దేశములో పేరు మాలు మహారాష్ట్రము 2 లక్షల రూపాయలు సంగ్రహపరచినవారు అని విజ్ఞప్తి గావించుటకు యీ సమావేశము ఏర్పడినది. అయన్నింలో అనేక రంగములలో పరిశీలించారు.

అనంతపురం కలెక్టరు చేసినది బేసబబు

కొండావేంకటప్పయ్యగారి ప్రకటన!

గుంటూరు, జులై 31 అనంతపుర కాంగ్రెసు భవనమును జిల్లా కలెక్టరు స్వాధీనపరచుకున్నదనే విషయమై ఆంధ్రపత్రిక విలేఖరి దేశభక్త కొండా వేంకటప్పయ్య పంతులుగారిని దర్శించి ప్రశ్నించగా కలెక్టరు చర్య బేసబబన్నారు. స్థానిక కాంగ్రెసుసమితికి గల భవనం స్వంతదారి హక్కులను త్రోసిపుచ్చి కలెక్టరు ప్రవర్తించాడు. కాంగ్రెసు భవనం జాతీయప్రజా సంస్థ. ఇంపీరియల్ బ్యాంకు కన్న కూడా యెక్కువ ముఖ్యమైనది. ఇపుడు మద్రాసు ప్రభుత్వంవారు స్వయంగా యీవిషయం విచారిస్తున్నారని తెలుస్తున్నది. గనుక యప్పటి మాదిరిగా కాంగ్రెసు భవనం తిరిగి కాంగ్రెస్ సంఘపరం చేస్తారనుకొంటున్నానని పంతులుగారు చెప్పారు.

'చెప్పేదేమీలేదు'

గుంటూరు, జులై 30 అనంతపుర కాంగ్రెసు భవనము విషయమై సర్కారువారు చేసిన పనినినరించి రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు టంగుటూరు ప్రకాశంగారును, కాంగ్రెసు ఎసెంబ్లీ-అధ్యక్షులు కట్లారి చంద్రమౌళిగారును చేసిన ప్రకటనలు చాలును, ఇందునుగూర్చి తగుచర్య చేయవలసినది వారేనని శ్రీ కొల్లాపూడి సీతారామశాస్త్రిగారు ఆంధ్రపత్రిక విలేఖరి ప్రశ్నింపగా తెలిపారు. బ్రిటిష్ లేబర్ పార్టీ గెలుపునుగురించి అడిగగా చెప్పేదేమీలేదని గాందీజీపలెనే మౌనం వహించారు.

హిందూపురంలో నిరసనాభిప్రాయము

హిందూపురం, జులై 30 అనంతపుర జిల్లా కాంగ్రెసు భవనమును జిల్లా కాంగ్రెసు కలెక్టరు స్వాధీనపరచుకున్నందుకు ఇక్కడ జనాభిప్రాయము చాలా నిరసనగా నున్నది. ఇంపీరియల్ బ్యాంకు రక్షణార్థము పోలీసుస్టేషన్ పెట్టదలచి కలెక్టరు దేశరక్షా శాసనం ప్రకారం ఉత్తర్వుచేసి భవనము నాక్

వెంటనే కావలెను

ది సేలం ప్రావిడెంటు హౌసైటీ లిమిటెడ్, సేలం ప్రతి గ్రామమందును ధారాళమైన షరతులపై ఏజంట్లుగా పనిచేయుటకు ఆదరవము పలుకుబడి గల స్త్రీలు గాని, పురుషులుగాని వెంటనే కావలెను వివరములకు సెంట్రాలీకరణము. లేక వీడి ఏజంటుగాని దరఖాస్తు చేయుడు V. A పంగ,
చీఫ్ ఏజంటు, (S P. S LTD)
ఆర్యాపురం, రాజమండ్రి.

కావలెను

విజయనగరము, మహారాణీ ఘోషా ఆస్పత్రికి యిద్దరు మంత్రసానులు కావలెను. జీతము రు. 22-8-0/1-0-0 సాలు సరి 37-8-0 లున్నూ రు. 8-8-0 లు హెచ్చుధరలీ అలవెన్సును వుచితనివాస వసతి. అందులో ఒక వుద్యోగము ఖాయము రెండవది 1-5-1946 వరకు టెంపరరీ. వయస్సు, యోగ్యతలు, తెలిసిన భాషలు, లోగడ అనుభవము తెలియపరచుచు దరఖాస్తులు, విజయనగరంలోని విజయనగరం యెస్టేటు కలెక్టరుగారికి 15-8-45 లోగా దరఖాస్తులు పంపుకొనవలెను.
(సం) సి. ఏ. రామకృష్ణన్,
యెస్టేటు కలెక్టరు.

నోటీసులు

బందరు, గుంటూరులలో జల్లు మాణిక్యాలరావు అందు కో పేరుతో జరుగుచున్న కలపవ్యాపారమునూ, బందరులో జల్లు పయిడయ్యగారి పేరుతో జరుగుచున్న కలపవ్యాపారమునూ, బందరులో భారత్ ట్రేడింగు కంపెనీ పేరుతో జరుగుచున్న యలక్ట్రిక్ సామానుల వ్యాపారమునూ, యీ వగయిరా వ్యాపారములు యావత్తు గుంటూరు అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టు ఫయిలు O. S. 717/42 నెంబరు దావాలో పొందబడిన రాజీనామా డిక్రీ ప్రకారము నాకు రాబడినవి సదరు వ్యాపారములలో జల్లు పయిడయ్యగారికి ఎట్టి సంబంధమున్నూ లేదు సదరు వ్యాపారములకు సంబంధించిన బాకీలు వగయిరాలయందు నాకు మాత్రమే హక్కు కలదు. సదరు వ్యాపారములకు సంబంధించిన పయిడయ్యగారిపేరవ్రాయబడిన ప్రోనోట్లు, తాకట్టు పత్రములు, డిక్రీలు వగయిరా యావత్తు బాకీలు వసూలు చేసికొనుటకు నాకు మాత్రమే హక్కు కలదు కాబట్టి సదరు బాకీదార్లు వారు యివ్వవలసిన బాకీలను నాకు తెచ్చి యిచ్చి నావల్ల రసీదు పొందగోరుచున్నాను. అట్లు జరుపక ఇతర విధముగా జరిగించినయెడల సదరు నష్టము అట్టి బాకీదార్లు భరించులయేగాక తిరిగి సదరు బాకీని నేను రాబట్టుకొనుటకు అధికారము కలిగియుండు నని యిందు మూలముగా తెలియజేయడమయినది
బందరు, జెమ్మనగిరిపేట 30-7-1945
ఇట్లు, జల్లు మాణిక్యాలరావు.

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్

1913 యిండియన్ కంపెనీస్ ఆక్టు 7 విషయములోను, లిక్విడేషనులో వున్న శ్రీరామ యెడ్యుకేషనల్ అసోసియేషన్ లిమిటెడ్ విషయములోను.
ఓ పి నెం, 38 ఆఫ్ 1942.
అప్లికేషన్ నెం. 1241 ఆఫ్ 1945.

పైన తెలిపిన విషయములో పద రాసు హైకోర్టువారి 1945 జూలై 27వ తేది ఆర్డరు ప్రకారము పై కంపెనీ తాలూకు క్రెడిటర్లు యావన్మందికి యిందు మూలమున తెలియపరచునదేమనగా, 1913 యిండియన్ కంపెనీస్ ఆక్టుకింద మద్రాసు హైకోర్టువారు చేసిన నిబంధనలకు అనుబంధముగా చేర్చిన నెం. 27 రు ఫారములో, ఒక అఫిడవిటు మూలముగా, వారి పేర్లు, అడ్రసులు, ఋణములయొక్కగాని, క్లెయిములయొక్కగాని వివరములు, మరిన్ని, వున్నయెడల, వారి అడ్వకేటుల పేర్లున్న అడ్రసులున్న సదరు కంపెనీ అఫీషియల్ లిక్విడేటరు నయిన నాకు 1945 ఆగస్టు 8-వ తేదీలోగా అందునట్లు పంపుకొన్నచో, అఫీషియల్ లిక్విడేటరుపల్లవ్రాసిమూలముగా కోరబడెడియెడల, అట్టి ఋణములయొక్కగాని క్లెయిములయొక్కగాని విచారణకు నోటీసులో తెలిపిన రోజున, స్వయముగా గాని వారి అడ్వకేటుల ద్వారా గాని హాజరు కావలసియున్నది. ఇందుకు రద్దైనయెడల, అట్టి ఋణములు రుజువుకాకపూర్వము, చేయబడు పంపకము ప్రయోజనములకుండి సదరు క్రెడిటర్లు మినహాయింపబడుదురు.

మరియు యింకనూ మూలమున కంపెనీ క్రెడిటర్లకు, కంపెనీ డైరెక్టరయిన కేతరాజు నారాయణరావుగారికి తెలియపరచునదేమనగా, కంపెనీ తాలూకు ఫర్నీచర్, తగిలిన ఆస్థులు విక్రయించి సదరు విక్రయధనమును అట్టి కెంటుకున, తన పోదరుడు మంత్రిపాటి హనుమంతరావుకును పంచి, కంపెనీ రద్దు పరచే విషయములో హైకోర్టువారు, సుంత్రిపాటి లక్ష్మీనారాయణరావు దావాలు చేసిన అప్లికేషను 1945 ఆగస్టు 10-వ తేదీ గురువారమునకు వాయిదా వేయబడెను కావున వారు సదరు విచారణకు హాజరు కావచ్చును.

పి. అప్పు నాయర్,
అఫీషియల్ రిసీవరు, హైకోర్టు, మదరాసు.

రాష్ట్ర వార్తలు

యమ్మిగనూరు

రాయలసీమ చేనేత సహకారసంఘ పాలకవర్గ సమావేశం సేపూరి యల్లమందయ్యగారి అధ్యక్షతను జులై 26 న జరిగినది. నూలు నేతవారికి ఎక్కువ ధరలకు సప్లయి కావడం మొదలయిన కారణాల వల్ల మిల్లుబట్టలకన్న చేనేత బట్టల ధరలు ఎక్కువ అవుతున్నవనీ అలాంటి ఇబ్బందులు సవరించితే చేనేత వస్త్రాలను మిల్లు వస్త్రాలతోపాటు తక్కువధరలకు అమ్మేవీలుఉంటుందనీ బట్టల ఇబ్బందికూడా తప్పుతుందనీ సభవారు అభిప్రాయపడ్డారు. సకాలానికి చాలినంత నూలూ, కంట్రోలు ధరలకు రంగులూ సప్లయిచేసి పనివారలకు పూర్తిపనికల్పించక, చేనేతవస్త్రాలకుధరలు కంట్రోలు చేయడం వలన పనివారికి ఎక్కువ అసౌకర్యాలు కలుగుతాయనీ, వాళ్ల జీవనోపాధికి భంగం కలుగుతుందనీ సభవారు అభిప్రాయపడ్డారు. యిదివరకు కంటె చేనేత మగ్గాలు సంఖ్యలో చాలా ఎక్కువ అయినవని ప్రభుత్వంవారు తెల్పుట సక్రమం కాదనీ, ఆ అంచనాలు స్వలాభానికి పెట్టుబడిదార్లు తయారు చేయించినవనీ సభవారు అభిప్రాయపడ్డారు. సహకార సంఘాలు లేనిచోట నూలు, రంగులు మొదలయినవి ప్రభుత్వంవారి డిపోల ద్వారా సప్లయి చేయడం మంచిదన్నారు

కర్నూలు

జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం జి. శివరావుగారి అధ్యక్షతెను జులై 28 న జరిగింది. ఎస్. ఎస్. ఎల్. సి. ఇంగ్లీషు సిలబస్‌నుగూర్చి చర్చించి, స్కూలుఫైనలు పరీక్షకు నానిడిటైల్డ్ పుస్తకాలు ఏర్పాటుచేయడం చాలా సంతోషం అనీ, పాఠ్యగ్రంథాలు జూలై ఆఖరుకు గూడా రాకపోతే, సంవత్సరాంతంలో పాఠాలు అన్నీ పూర్తిచేయడం సాధ్యంకాకపోగా, కొన్నిపాఠాలు పరీక్షకు లేకుండా చేయడం జరుగుతుందనీ కే. యస్. పసుపతయ్యగారు తెలిపారు. ఎస్. రాధాకృష్ణయ్యర్, బి. రామచంద్రరావు, మల్లికార్జునయ్యగార్లు చర్చలో పాల్గొన్నారు. జి. శివరావుగారు అధ్యక్షులుగాను, కే నీలకంఠరావుగారు కార్యదర్శిగాను కార్యవర్గం ఎన్నికలు జరిగినవి

బి. పి. శేషారెడ్డిగారి అధ్యక్షతను వ్యాయామ పరిశ్రమల ప్రదర్శనం జులై 28 న జరిగింది. కొల్లుహైస్కూలువిద్యార్థులు మొదలయినవారు పాల్గొన్నారు. డి. ఇ ఓ, కరీంపరిశ్రమ ప్రాముఖ్యాన్ని గూర్చి మాట్లాడారు.

బళ్లారి

మద్రాస్ ప్రభుత్వంవారు రాయలసీమలోని సహకార పరిస్థితులను పరిశీలించుటకై నియమించిన ఉపసంఘమువారు ఆగస్టు మొదటివారంలో రాయలసీమలో సంచారం చేస్తారు యస్. గోపాలస్వామయ్యంగారు ఈ సంఘానికి అధ్యక్షులు బి. పి. శేషారెడ్డి, టి. ఏ. రామలింగం చెట్టియార్; బి. వి నారాయణస్వామి నాయుడు ఆర్. సూర్యనారాయణరావు, ఆర్ నాగిన గౌడు గారలు ఇందులో సభ్యులుగా ఉన్నారు.

కడప

కడపజిల్లాలో కోడూరు, రాజంపేట, నందలూరు, సిద్ధవటం, బద్వేలు, పోరుమామిళ్ళ, రాయచోటి, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, కమలాపురము, పెండ్లిమర్రి, పులివెందుల, జమ్మలమడుగు, సుద్దపూరు గ్రామాలలో ఆగస్టునుంచి ప్రాథమిక విద్యాభ్యాసము ఉచితంగా నిర్బంధముగా చెయించవలెనని సర్కారు ఉత్తర్వులు జారీ అయినవి.

తిరుపతి

నాలుగురోజులనాడు పుత్తూరు రైలు స్టేషనులో పెషావరు వాస్తవ్యుడు రహిమాన్ అనే ప్రయాణీకుడు వారి బంధువులదగ్గర కాలుస్తే సర్రమెక్కగాయపడినాడు పుత్తూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు

తిరుపతి మ్యునిసిపల్ గవర్నమెంటు ఆస్పత్రిలో డాక్టరు ఏ వంకాయ అను నామె దిగ్భ్రాంతుడు బయలీయై ఆత్మహత్యకు అక్కడి డాక్టరు కమలాబాయి కారణమని పబడియున్నారు

ఎలమంచిలి

జిల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యాయుల సత్యనారాయణగారు జులై 23 న ఇక్కడికివచ్చి హైస్కూలులో ఉపన్యసించారు.

హైస్కూలులో 9 నెలలకుంచి కాలు అయిన పండి ఉపాధ్యాయ సరదికి 2, 3 అప్లికేషనులు వచ్చినవి బోర్డు సొమ్ము లోంచి దీనికి ఇవ్వక్కరలేదు ఆపోస్టుకు గవర్నమెంటుగ్రాంటుకూడా ఉంది ఎవరైనా ఏర్పాటు చేయండి అని వారిని ప్రశ్నించగా, ఈ విషయంలో తానేమీ కోర్యం కలగజేసకోనని వారు చెప్పారు.

రాజమండ్రి

సోమిన కామేశ్వరరావు (చైర్మన్) గారి అధ్యక్షతను జులై 25 న మ్యునిసిపల్ కౌన్సిలుసభ జరిగింది. పోకల గోవిందరావునాయుడుగారి మృతికి సంతాపాన్ని తెలిపారు. వారి గౌరవార్థం ఒకరోజు మ్యునిసిపల్ ఆఫీసును మూయడానికి తీర్మానించారు.

మదనపల్లి

దివ్యజ్ఞాన సమాజంహాలులో సి. యస్. త్రిలోకీకర్ గారి అధ్యక్షతను డా॥ జేమ్స్, హెచ్. కజిన్స్‌గారి 73 వ జన్మదినోత్సవము జరిగింది.

నరసారావుపేట

పురపాలక సంఘం (1944-45 వ సాలు) పరిపాలనా నివేదిక నాగపురపు కృష్ణమూర్తి (చైర్మన్) గారి అధ్యక్షతను ఇటీవల జరిగిన సమావేశంలో ఆమోదింపబడింది.

పత్తికొండ

తాలూకా కాంగ్రెసు అసెంబ్లీ సమావేశం జులై 26 న హోసూరు శ్రీరాములు గారి అధ్యక్షతను జరిగింది. కాంగ్రెసు సంఘ నిధికి వసూళ్లు టి. లక్ష్మీనరసయ్య, దోరణాల రత్నయ్య, యం. హనుమంతరెడ్డిగార్లను నియమించారు. హరిజనోద్ధరణకు టి. వెంకట్రామయ్య, శ్యామరావు, హనుమంతప్పగార్లను నియమించారు నిర్మాణ కార్యక్రమ ప్రచారానికి చంద్రమౌళి, పుశేనప్ప, హనుమంతరెడ్డిగార్లను నియమించారు. ఆగస్టు వారోత్సవం జరపడానికి తీర్మానించారు.

తిరుత్తణి

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం జీర్ణోద్ధారణంచేసి, మహాకుంభాభిషేకంతో కలశస్థాపనం చేయడానికి ప్రయత్నాలు జరిగినవి. కలశనిర్మాణం పూర్తి అయింది.

అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు ఆఫీసులో నాగలిక్షేత్రం భాగాలు చాలా కాలంగా వచ్చిపడి ఉన్నవి. హెడ్ ఆఫీసు నుంచి 'గరలు' ఇంకా తెలియలేదని రైతులు వచ్చి అడిగితే, వాయిదాలు వేస్తున్నారు.

చేనేతబట్టలు కొనలేక ప్రజలు మిల్లు గుడ్డలకు ఎగబడుచున్నారు. మిల్లుగుడ్డల కోటా చాలకా, సరిగా పంపకం కాకా ప్రజలు ఇబ్బంది పడుచున్నారు.

చీరాల

చేనాలలో జులై 22 నుంచి పొందు రంగ బ్రహ్మోత్సవాలు శ్రీ కూర్మదాసు గారి అధ్వర్యాన జరిగినవి. పూజలు, పాటకచ్చేరీలు, భజనలు, హరికథలు, పురాణాలు, ఉపన్యాసాలు వివిధ కార్యక్రమాలు జరిగినవి

చీరాల నేతబట్టల వర్తకుల సభ నూనె సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగినది. నేతబట్టలకు ధరలు ఎవరు చేయాలనికి మూడునెలలు ముందుగా వర్తకులకు తెలపాలని లేకపోతే నష్టమని వస్త్రాధికారిని కోరినారు. నేత వారలకూలీ హెచ్చింపరున, బట్టల ధరలు హెచ్చువున్నవి గనుక వారలకూలీ నిర్ణీరం చేయగోరినారు.

మాదరపాకం

చెంగల్పట్టు జిల్లా పొన్నేరి తాలూకా మాదరపాకం గ్రామంలో శ్రీ యస్ పార్థసారథిగారి అధ్యక్షతన జులై 25 న తాలూకా నేతవారి సంఘం స్థాపన అయినది. వృత్తి సమస్యలు చర్చించి తీర్మానాలుచేశారు

ధాన్యందరల పెంపకం

ఇప్పట్లో పెంచేది లేదని కలెక్టరు మాట

కడప, జులై 27 వరిధాన్యం ధర హెచ్చించవలెనని కలెక్టరుయం. శేషాద్రిగారి అధ్యక్షతను జరిగిన జిల్లా ఆహార సంఘ సమావేశంలో సి. యల్. నరసింహారెడ్డిగారు ప్రస్తావించారు. ఇటీవలి వర్షం వలన కుంటు, పెన్నానదులలో నీరు హెచ్చుగా నుండి కడప కాలువలలో నీరు సమృద్ధిగా పారుచునియూ, పొలములు ఎట్టనే వ్యవసాయపు పనులు ప్రారంభిస్తారనియు, కనక ధరలు హెచ్చించవలసరం లేదనియు జమ్మల మడుగు రివిన్యూ డివిజనల్ ఆఫీసరు చెప్పారు. ధరలు హెచ్చించే యెడల నీవల కొనుగోలు తాలూకు గమనించవలెనని సి. ఎల్ పాగారు విన్నవించారు. జిల్లా వివిధ ప్రాంతాలలోను పైరులు యెన్ని యకరాలు పరిపక్వపెట్టేది, బలసాయం ఎలా ఉందనుగోయేది మొదలైన విషయాలను గురించి రివిన్యూ డివిజనల్ ఆఫీసర్లనుంచి రిపోర్టులు తెప్పించిన తర్వాత ధరలు హెచ్చించే విషయం ఆలోచించవలె మరియు కలెక్టరు సెప్పారు కట్టెల విషయము, జిల్లాధారకుల విషయము కూడ చర్చించి నమ్చరని కలెక్టరు తెలిపారు. ఏదైనా రాజకీయ సహకార స్టోర్సువారి స్వాధీనంలో విక్రయ కాకయున్న 700 ధాన్యం బస్తాలను జేశారా శాసనం ప్రకారం స్వాధీన పరచుకొని ప్రజలకు సరఫరా చేయిస్తానని కలెక్టరు తెలిపారు.

పైరాష్ట్రపు కంపెనీల పోటీ

గుంటూరు జిల్లాలో వేరుశనగ ఫాక్టరీ

మదరాసు, జులై 30 · గౌ॥ శ్రీ మొసలి గంటి తిరుమలరావుగారు, స్టేటుకౌన్సిలు సభ్యులు యిట్లు వ్రాయుచున్నారు —

ఇండియా ప్రభుత్వంవారు మదరాసు ప్రభుత్వంవారికి తెలియకుండానే, బెజవాడ దగ్గరగా గుంటూరుజిల్లాలో తాడేపల్లియందు రంపసెయ్యి ఫాక్టరీ స్థాపించుటకు బిర్లాకంపెనీవారికి అనుమతించిరని తెలియుచున్నది. కేంద్రప్రభుత్వంవారు యిట్లు నిరంకుశంగా ప్రవర్తించడం ఘోరాన్యాయం. చెన్నరాష్ట్రంలో ఉత్తర హిందూస్థానపు కంపెనీకి యిట్టి ఫాక్టరీకి అనుమతించిరని తెలిసి, ఇండియన్ ఎక్స్‌ప్రెసు పత్రిక తీవ్రంగా విమర్శించియుండగా 27-3-45 మదరాసు ప్రభుత్వంవారు అట్లా జరుగలేదని (29/3 తేదీన) ప్రకటించియుండిరి.

ఆ తర్వాత మదరాసు ప్రభుత్వంవారు చెన్నరాష్ట్రానికి సాలునకు 21000 టన్నులు తయారుచేసే మరతుమీద 7 స్థలాలు నిర్ణయించి ఏడుగురికి ఫాక్టరీలు స్థాపించుకొన అనుమతించిరి. వారంతా అనుభవంగల వ్యాపారస్తులు, పలుకుబడిగలవారును. వారిపైనిపుడు మదరాసు ప్రభుత్వంవారిని కాదని ఇండియా ప్రభుత్వంవారు పైరాష్ట్రంవారిని తెచ్చిపెట్టి గందరగోళం చేయుచున్నారు. బిర్లావారి యంత్రాలు చాలయెక్కువ సరకు తయారుచేయగలవట తాడేపల్లిలోనే మదరాసు ప్రభుత్వంవారు నిర్ణయించిన కోటావరకు తయారుచేయమని, అనుమతింపబడినవారు అద్దేపల్లి సత్యనారాయణ, మద్ది సుదర్శనం, గుంటూరు నరశింహారావుగార్లలో యిద్దరు యిదివరకే వేరుశనగ వ్యాపారం, శనగనూనె వ్యాపారం చేస్తున్నారు. ఇపుడు బయట పెట్టుబడిదారులను తెచ్చిచోట్ల స్థానికుల ఉత్సాహశక్తులు పూర్తిగ అడుగంటును. ఈ రీతి పక్షపాతబుద్ధితో నిరంకుశంగా ప్రవర్తించుట భాగ్యతలేని ప్రభుత్వానికే తగును చెన్నరాష్ట్రంలో మంత్రివర్గాలున్న జరగకపోదు.

కేంద్ర ప్రభుత్వంవారు తిరిగి ఆలోచించి, బిర్లాలకు వారి పెట్టుబడి కావలసియున్న వేరొక రాష్ట్రానికి పంపిన బాగుండును. ఫ్రెస్సాయి సంఘ సభ్యులు యీ ఉత్తరువును ఉపసంహరించి, యిదివరకే అనేకరీతుల వెనుకబడియున్న మదరాసు రాష్ట్రి పరిశ్రమలను ప్రోత్సహింపగోరుచున్నాను. తోడి శాసనసభ్యులు గూడ లగిన ఆందోళన చేసి, యీ వ్యవహారమంతా కేంద్రశాసనసభలో చర్చించునట్లు చేయాలి.

మైదాకొరత: కర్రలఎద్దడి తగ్గుట

మదరాసు, జులై 30 చెన్నరాష్ట్రంలో ఆహారధాన్యాల నిలవ పరిస్థితులు గత పక్షంగూర్చి ప్రభుత్వంవారు ప్రకటించిరి చిత్తూరులోతప్ప తక్కిన జిల్లాలలో వానతక్కువ మలబారు, కడప జిల్లాలలో ఎక్కువయి నదులు పరవళ్ళయెను. నీలంలో వానలేక పంటలు చెడిపోవు. నెల్లూరులో యిప్పటికింకా వానలేదు. పెన్నారులో నీరు చాలనందున మంచు పంటకు ప్రమాదమే. అనంతపురంలో పెరకసాగునకు పంటనే వాన లవసరం. విశాఖపట్నంజిల్లాలో వానలేక పంటలు చెడ్డాయి కొన్నిజిల్లాలలో కోతలు జరుగుచున్నవి.

ఆహారధాన్యాలు సరిపోవునంత గలవు బళ్లారిజిల్లా కిలుక్యం నెలవారికోట 1000 టన్నులనుంచి 1500 టన్నులకు పెంచబడెను గోధుమలు, రాగులు, జొన్నలు వగైరాలు కొన్ని జిల్లాలలో తక్కువగనున్నవి ఇండియా ప్రభుత్వంవారు యిదివరకు సింధునుంచి మదరాసుకిపంపేవారు. ఇపుడు సంజాయుమండి పంపుచున్నంగున నెల్లూరునుంచి మైదా యదరా సరకు తెప్పించుటపై ఏర్పాటులు జరుగుచున్నవి.

వంటనూనెకు అనంతపూరు, బళ్ళారి, తూ గోదావరి, కృష్ణజిల్లాలలో తక్కువగనుంది. మదరాసులో 7000 ట నిలవ అయింది. పెట్రోలుబంకు ఆధారు సరికి పూర్తి నిలవ చేకూర్చగలరు. కేమనిస సంతృప్తికరంగా కొనసాగుచున్నది.

పత్రికా సంపాదకుల కార్యవర్గ సమావేశం

జెనవాడి వర్మరుచేటలోని కుమార మిత్ర కార్యాలయంలో ఆంధ్రరాష్ట్రీయ పత్రికా సంపాదకుల సంఘ కార్యవర్గం ఈ 5 న సమావేశ మాయెను మహాజన సభ కార్యక్రమ నిర్ణయం మొదలయిన విషయాలను చర్చించి తీర్మానించవలసినదని పై సంఘ కార్యదర్శి చిలకమర్తి సత్యనారాయణ బాధ్యులు గారు వ్రాస్తున్నారు.

జాన్ అమెరీపై రాజద్రోహనేర విచారణ

లండను, జులై 30 ఇండియా కార్యదర్శిగా పనిచేసిన లియోపాల్డు అమెరీగారి కుమారుడు జాన్ అమెరీ (వయస్సు 33 సం॥) జర్మనీకిపోయి జర్మనీ పక్షమున వ్యవహరించియుండెను. యుద్ధ ఖైదీగా పట్టుకోబడెను. యుద్ధాపరాధిగా నేడు ఇంగ్లాండులో అతనికేసు విచారణ జరుగుచున్నది.

జర్మనుల చేతులలో ఖైదీలుగాచిక్కిన బ్రిటిషు సోల్జరులవద్దకు జాన్ అమెరీవెళ్లి "మీరందరూ రష్యా పటాలములను ఎదిరించి యుద్ధముచేస్తామనే యెడల జర్మను అధికార్లు మిమ్ములను విడుదలచేస్తారు" అని చెప్పినట్లుగా ఆ బ్రిటిషు సోల్జరు లిప్పుడు సాక్ష్యమిచ్చుచున్నారు.

జాన్ అమెరి లైయాన్సువద్దను ఆంటు వర్పులోను ఉపన్యాసము లిచ్చియుండెననియు, ఆ ఉపన్యాసములో చర్చిలును దూషించెననియు హిట్లరును కొనియాడెననియు ఫ్రెంచివారును, బెల్జియంవెళ్ళకులును సాక్ష్యమిచ్చుచున్నారు.

జర్మనరేడియోలో ఇతడు అనేక పర్యాయములు జర్మనీపక్షమున ప్రచారం చేస్తూ ప్రసంగించాడు.

జాన్ అమెరీ తాను దోషి కానని వాగ్మూలం తయారుచేసి యీ క్రింది విషయములను తెలియజేశాడు.

1940 సం॥లో నేను నా తండ్రిని (లియోపాల్డు అమెరీని) కలిసికొన్నాను. ఏదోవిధంగా ఆయనతో కలిసి పనిచేస్తానని అన్నాను. దక్షిణఫ్రాన్సులోను వ్యవహారవిషయములను అన్నింటిని మత్తాబు చేసికొనుచుండినకాలంలో ఫ్రెంచిసైన్యం జర్మనీకి లొంగిపోయింది. అందుచేత నేను అక్కడనే చిక్కుపడిపోయినాను. కమ్యూనిజం అంటే నాకు గిట్టదు రష్యా జర్మనీ యుద్ధము ప్రారంభమయ్యేవరకు నేను ప్రాన్సులోనే ఉన్నాను. రష్యాకు ప్రతికూలంగా ఒక సమష్టి కూటమును తయారుచేయవలెననే సంకల్పంతో నేను పనిచేశాను. నేను జర్మను రేడియోలో ప్రసంగించినప్పుడు బ్రిటిషు ప్రజలరుదూషిస్తూ ఎప్పుడూ మాట్లాడలేదు.

జాన్ అమెరీగారు పైరీతిగా ఒక వాగ్మూలమును ఆయన అరెస్టు అయిన తర్వాత ఇద్దరు బ్రిటిషు పోలీసు ఆఫీసరులకు అందజేశాడని తెలియుచున్నది. ఆ వాగ్మూల మేస్ట్రేటు పోలీసుకోర్టులో నేను చదువబడెను.

జాన్ అమెరీగారు నలుపురంగు పట్టునరించి కోర్టులోనికివచ్చి మేజస్ట్రేటుకు తలవంచి నమస్కరించారు. తమపక్షమున తాము వాదించుకోదలంచిన దంతయును అప్పీలు కోర్టులో చెప్పకుంటానన్నారు. ఈ విచారణమాచుటకు జనులు విశేషంగా పోలీసుకోర్టుకువచ్చారు జాన్ అమెరీగారు చేతులు చెండూ బంధించుకొని కూర్చున్నారు. పబ్లికు ప్రాసిక్యూటరు ఆయనమీద చేయవలసిన నేరారోపణలన్నియు చేస్తూ వాదించుచుండెను 22-6-41 తేదీ మొదలలు 25-4-45 తేదీ వరకు జాన్ అమెరీగారు జర్మనీలోను ఇటలీలోను ఇతర శత్రు ఆక్రమిత రాజ్యాలలోను ఉండి ఇంగ్లండు రాజుకు ప్రతికూలంగా ప్రవర్తించి రాజద్రోహ చర్యలను జరిపిరనే నిందారోపణ చేయబడెను.

ఉభయ గోదావరులకు రాజమండ్రిలో ఎంజినీరింగ్ కాలేజి

పురప్రముఖుల కృషి

రాజమండ్రి, జులై 30 · ఈ ఊరిలో ఇంజనీరింగ్ కాలేజి ఒకటి పెట్టించుటకు నిన్న సాయంత్రం విక్రమహాలులో డాక్టరు పాలకోడేటి సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో తీర్మానం చేశారు పలువురు ప్రముఖులు ఉభయగోదావరి జిల్లాలకు ఎంజనీరింగ్ కాలేజి ఒకటి అవసరమని ఉపన్యసించారు. దీనితో పాటుబడితే సొమ్ము సుఖంగా సమకూరనున్నారు.

సొమ్ము సమకూరు చేయుటకును తదితరమైన ఏర్పాట్లు చేయుటకును డాక్టరు పాలకోడేటి సుబ్బారావు, వన్నెటి సత్యనారాయణగారలు కార్యదర్శులుగా తాత్కాలిక కమిటీని సభవారు నియమించారు. కాంగ్రేసుల, వంగలపూడి, కొరిటివారు, పాపంపేట, జమీందార్లును, గుమాస్తాల ప్రొప్రైటరును, ఆలపాటి భాస్కరరామయ్య, రాయపనం వెంకటరావుగారు, సామిన కామేశ్వరరావు, అవధానుల రామారావు, అద్దేపల్లి లక్ష్మణస్వామి, ముత్తంగి జగ్గారావు, కంచుమర్తి పార్థసారథి, కటవర్తి సీతారామక్రిష్ణ, కంకిమణి వెంకటనారాయణ, కె. వి. ఆర్. స్వామి, ఎర్రా పార్థసారథి, మద్దాలి వెంకటచలం దంగేటి నారాయణస్వామి, కె. లింగరాజు, మద్దూరి శివరామకృష్ణయ్య మున్నగువారు యీ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్తుటీచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు:
యెన్‌ట్లనేన్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరకువాకం. బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్‌ఆఫీసులు కలవు.
జారీచేసి, చందా వేయబడిన

మూలధనము	రు.	60,00,000
చెల్లించినమూలధనము	..	33,66,622
రిజర్వుఫండు	..	35,00,000
30-6-45 తేదికి డిపాజిట్లు		12½ కోట్లు

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును
వివరములకు బ్యాంకు యే ఆఫీసుకైనవ్రాసి తెలిసికొనవచ్చును.
ఎన్. గోపాల అయ్యర్,
శెక్రటరి.
B.N. 101.

ఆర్టు పిక్చర్ ఆల్బములు

మంచి ఆకర్షణీయమైన పోజులతో సుందరీమణులు తినిన వరకూ రసిక్రాంత పోటాలు ఒక్కొకటిమీద 12 పోటాలు కలవు పోస్టేజి 8 అణాలు అవుతుంది
1 ప్రదర్శన పరీక్షణము రు 3/-
2 వారవ సుందరీమణులు రు 3/-
3 ఆల్బములు పూర్తిసెట్టు యిపుడు 5-8
మూడూ పోస్టేజి వుంటాయి 6(2-102)
GERG BOOK DEPOT,
Anarkali (A P) Lahore

చిత్రకోట ఉబ్బస మందు

ఈ మందు ఒకమోతాదు 23-8-45 పొద్దుబుగ్గనాడు తీసుకుంటే ఉబ్బసవ్యాధి పూర్తిగా సమమవుతుంది. జాబులు యింగ్లీషులో వ్రాయండి
SHUBH CHINTAK KARYALAYA,
Chitrakot (Banda) U P

ఈశ్వర్స్ 'గనోక్వెల్'
అన్నిపైగలనుఅద్భుతముగతగ్గించును
(అన్నిమందులషాపులలో)
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి



అతను, తన చిన్ని కడుపులో ఏమీలేదనీ, నాం ఆకలి మండుతోందనీ చెప్పుచున్నాడు కాబట్టి మీరు తక్షణమే గ్రైప్ వాటర్ తెప్పించి వెంటనే కేసులబలపరిచి వెంటనే ఎప్పుడు చీకటిపడ్డ పిల్లవాడు కలిగే అప్పర్దోషాలున్న పండు మొలిచి కాబట్టి కలిగే నొప్పులు, అజీర్ణ బేధాలతో ఇది అదర్శప్రాయమైన మంచి చిన్నపిల్లవాడు ఏ జబ్బుపడినా అతనికి వెంటనే గ్రైప్ వాటర్ ఇవ్వండి

అతనికి గ్రైప్ సిరప్ ఇవ్వండి

మైసూరు గవర్నమెంటు ప్రాడక్టు
I·T·L
సోల్ సెల్లింగ్ యేజంట్లు: బెస్టు అండ్ కో లిమిటెడ్, మదరాసు.

The New India Assurance Company, Limited.

(Head Office. BOMBAY)

Transacts: **Fire, Life, Marine & Accident.**

Chairman Sir Chunilal V. Mehta.
Vice-Chairman: J. R. D. Tata Esq.

LIFE BUSINESS FIGURES.

New Business in 1944 .... Exceeds Six Crores
Total Business in Force as on 31st December 1944 } Exceeds Twentyone Crores.

FINANCIAL FIGURES.

Paid-up Capital	..	Rs. 71,21,055
Total Funds.	...	Exceeds Six Crores.
Total Assets.	...	Nearly Eight Crores.
Total premium received since inception.		Exceeds Rs 22 Crores.
Total Claims Paid.	·	Exceeds Rs 11 Crores.

The Best Indian Company to insure with or represent.

Apply to.
Madras Branch, 4 & 5, First Line Beach } K. GANAPATHI, *Branch Manager*.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు తక్కువ సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే ఒక కాగ్జుమీద మీయొక్క అడ్రసు, ఎదోక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి అంటే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభిమవుతుంది? రూపాయలు ఎట్లా దొరకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తి గలిగి సుఖము, ఎవరితోనైనా గొడవలు తన్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవళంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకర్థం చేసి తేదీ లగాయతూ ఒక సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా నా క్రమముగా వచ్చ ఘటనను వ్రాసి కేవలం ఒక్కరూపాయి పోస్టలాకు పీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టఖర్చు వేరు. దురదృష్టాన్ని అ

మత సామరస్యమునకై

అంకిత

మియ్యబడినది.

ఒక మతము సత్యంగా వుంటే తదితర మతములన్నియు సత్యంగా వుండాలి

ఈస్టర్న్ రెమిడీస్ (బెంగాల్) మదరాస్

ప్రసిద్ధమైన ఆయుర్వేదౌషధములు తయారు చేయువారు.

కలకత్తా ఆఫీసు : 143, బి. కే. మాయిస్ట్రీరోడ్, బార్నగోర్, 24 పరగణాలు.

మద్రాసు సెంటర్ : 17-పి, బ్రాడ్వే, జి. టి. మదరాసు.

జెట్టా యేజంట్లు :—బి. ఎన్. స్వామి అండ్ కో, పూలకోల్.

నెల్లూరు యేజంటు :—పి వి రమణారావుగారు ట్రయేరోడు, నెల్లూరు.

అసాధారణ ప్రకటన

4-8-45 నేది శనివారమునుండి

వెల్లింగ్టన్ (మద్రాసు)

కృష్ణార్జున యుద్ధము

(హిందీ)

మనోహరమైన యీ పాటలను వినుడు.

1. సూనో సూనో తుం హిందూస్తాని హం గీతా సునో తాయ్ హాయ్.

2. దన్యా దన్యా హై భారత భూమి ... ... ఇంకా లెక్క లేనన్నీ.

భు. 2-4-0 లు రు 1-14-0 ల సీట్లు ముందుగా రిజర్వుచేయబడును

మరా — టెలిఫోన్ ద్వారా రిజర్వేషనులు అంగీకరింపబడవు

[అజాగ్రత్తగా ఆడిన మాటలు ఎంత అపాయకరమైనప్పటికీ, శత్రువునకు ఎట్లు సహాయపడునో తెలుపుటకు, ఈ ప్రకటన చేయబడినది.]

ఆ స్త్రీ, తాను వివేకవంతురాలని అనుకొని కూడా మిలటరీ విషయమును బయల్పెట్టవచ్చును. ఏ పటాలము, ఎచ్చటికి సాగుచున్నది. అను విషయమును ఓర్చుగల ఒక శత్రు ఏజంటు సులభముగా తెలిసికొనగలడు. ఇతర పటాలముల పేర్లు, అవి ఎచ్చటికి సాగువిషయమును కూడ తెలుసుకొనగలడు. ఇట్టిముక్క చూటల ముక్కలను చిత్రైన కతిణతరసమన్వయపరచి జోడించి, పటాలము బర్మాకో ఏ రేవులోదిగినది, ఒక కొత్తదాడి ఇత్యాదులను బయటపెట్టును కొంటి ఎంత కొద్దిగా మాట్లాడినప్పటికి ఇంతప్రమాదమున్నది.

శత్రు ఏజెంట్లు ముక్క ముక్కలుగా వున్నమాటల మీద పనులు సాధింతురని రూఢిగా తెలిసికొనుడు పటాలము ఎచ్చటికి సాగువది, నావ ఎప్పుడు బయలుదేరునది, కర్మాగారములలో యుద్ధోపకరణములు ఎంత తయారగునది-ఇట్టి చిన్న చిన్న మాటలే వానికి ముఖ్యాంశములు మన సైనికులకు సహాయము చేయుటకు, వారి కెదుమునకు శత్రువుమీద అకస్మాత్తుగా పడుటకు ఒక్కటే మార్గముగలదు అది ఏమియుమాట్లాడకయుండుట. ఎట్టి అల్ప విషయమునైనను బయల్పెట్టకూడదు

ఒక్క మాటైనను ఆడకుడు

న్యూఢిల్లీలోని ఇన్‌ఫర్మేషన్ మరియు (బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారి ప్రకటన) AAA 145

'విద్యార్థులు రాజకీయాలు విస్మరించరాదు'

శ్రీ ప్రకాశంగారి ఉద్బోధ

చెన్నపురి, ఆగస్టు 1 "విద్యార్థులకు రాజకీయాల గ్రహమేయమే ఉండరాదని కొందరు చెబుతూ ఉంటారు రాజకీయాలే మానవునికి జీవగర్ర సమస్తాలను కొల్లగొంటే ఈ పాఠశాలల్లో ఏ రాజకీయాలు బోధిస్తున్నారో నాకు తెలియదు కాని బయటనుటకు విద్యార్థులు అనుదినమూ నాలా శ్రద్ధగా రాజకీయాలను వివేచనా జ్ఞానంతో పరిశీలిస్తున్నారు. ఇప్పటి నాయకులు కలకలం రాజ్యం చెయ్యబోరు. ఈనాటి విద్యార్థులే రేపటి పౌరులు అట్టి వారికి ఉద్గుబాలతో నుంచీ గూడా రాజకీయాలు గరపాలి. లేకపోతే స్వరాజ్య పోరాటంలో పాల్గొని, స్వరాజ్యాన్ని సాధించి, దాన్ని నిలబెట్టకోవటం ఎల్లా సాధ్యము? గడచిన పోరాటంలో విద్యార్థులు అద్వితీయంగా తమ విశిష్ట శౌర్యాన్ని నిర్వర్తించారని నేను గర్విస్తున్నాను ఇకముందు గూడా స్వరాజ్య సమరంలో ఎంతమాత్రం వెనుకంజ వెయ్యరనే దీమా నాకు ఉంది" అని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంస్థాగ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నిన్న సాయంత్రం తాంబరం క్రైస్తవ కళాశాల ఆంధ్రభాషాభిరంజనీ సంఘ ప్రారంభోత్సవ సందర్భంలో అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

శ్రీ ప్రకాశంగారు ఇంకా ఇల్లా చెప్పారు —

"మనకి బ్రిటిషు దొరతనం వచ్చాక రాజకీయాలు విద్యాలయాల్లో పూజ్యమైనాయి. కాని ఆనాటినుంచీ మనకు తెలియనిశాస్త్రం లేదు. మన వేదాలు, ఉపనిషత్తులు, గీత పాఠకాలపువరి తోసేస్తున్నాము కాని, సామవేదం ఎంత ప్రధానమైనదో, మన ఆర్యులు ఎన్ని మహోపదేశాలు చేశారో మనకు సంస్కృతాన్ని విస్మరించటంవల్ల మనము బోధచేసుకోలేకుండా ఉన్నాము.

విప్లవరక్తం నాలో ప్రవహించటం వల్లనే నేనీకాలపు బానిసత్వానికి దాసుణ్ణిగాలేదు. బానిసత్వంతో మన జ్యోతిషం, దర్శనశాస్త్రం, రాజ్యాంగశాస్త్రం, నీతిశాస్త్రం, వైద్యశాస్త్రం అన్ని నేనుకబడినయి. మనశాస్త్రాలు వేదాలు చర్చించనిశాస్త్రాంశం లేదు శంకరుడు సర్వజ్ఞుడు అయిన నెప్పుడు 8 వ ఏటనేగదా రామానుజాచార్యులు మధ్వాచార్యులు జ్ఞానులైనదా ప్రాయశనేనదా! పరమాత్మ పరబ్రహ్మ అనే శబ్దములకు ఏ ఆధునిక విజ్ఞాన దృష్ట్యా చూసినా శంకరుని భాష్యమునకు తిరుగు చెప్పజాలినవారెవరు? రాజకీయాలు విద్యార్థులకు పనికిరానటం విపరీతం గాబట్టి అట్టివారిమాటలను మీరువిన నవసరంలేదని నాహితవు.

ప్రస్తుత రాజకీయాలను గూర్చి ప్రసంగ సందర్భాన శ్రీ ప్రకాశంగారు ఇల్లా చెప్పారు:—రక్తనదులు స్రవహిస్తేనే గాని బ్రిటను స్వరాజ్యాన్ని సంపాదించలేదు. 25 ఏండ్లలో మనం సత్యాహింసల నాధారంగా పోరుసల్పి ప్రపంచ చరిత్రలో కనివిని ఎరుగని అఖండ విజయాన్ని పొంది స్వరాజ్యలక్ష్యానికి దగ్గర చేరాము మనచరిత్రలో గత మూడేండ్ల పోరాటం, ముఖ్యంగా ఈ సంవత్సరం అత్యంత ప్రధానమైనవి. స్వల్పకాలంలోనే మహాన్ సంఘటనలు ప్రాప్తం కానున్నవి. ఏ నాటికైనా ప్రజల సత్తావల్లనే స్వరాజ్యం రావాలి. సమైక్యతవల్ల మన మతవిభేదాలు మాయాకల్పితాలే దప్ప, పరిక్షకు నిలచేవి కావని జగద్విదితమైనది. కాంగ్రెసు ప్రతిష్ఠ మేరుసమానమైనది దుష్కర్మదుష్ఠ ఎమెరీని బ్రిటిషువు పిల్లిమంతరాలు కొట్టించారు. ఎమెరీ సరుపు, నర్చిలు ప్రధానికే దిక్కు లేక పోయింది. బ్రిటిషు ప్రజాహృదయంలోనే మార్పు వచ్చింది. ఇది ఒకటి మార్పునంటేది కాదు. లేబరు పార్టీలో మెత్తంమీద సహృదయులు ఎక్కువమంది ఉన్నారు. ఎమెరీ ఇంత అపయశస్సు నార్జించి, పెట్టిన, పదవికే అప్రతిష్ఠ తెచ్చిన ఈ పదవికి ఇంతటితో స్వస్తివచనం చెబుదామా, లేక ఇంకొకరిని లేపి మంగళమందామా అని వారు తటపటాయిస్తున్నారు. బ్రిటిషు ఎన్నికలలో లేబరు పార్టీవారు కొంచినట్లే అఖండ ప్రఖ్యాతిని కాంగ్రెసు కూడా వచ్చే ఎన్నికల్లో పొందగలదు

ప్రపంచంలో బ్రిటిషు రాజ్యాంగానికి ప్రాధాన్యతనిచ్చేలేదు ఏ దేశంలో గూడా ఒక కులంవారు, ఒక మతంవారు, ఆ ప్రజల పాలకులుకావాలనే విపరీత సిద్ధాంతం యొక్క దాఖలేదు ఏదేశ ప్రగతినీ ఏ ఒక్క వ్యక్తిగూడా ఆపలేడు. ముస్లిం సభ్యులను జిన్నా తానే నియంత్రించాలనే సూత్రం అర్థరహితం. తన ముస్లిం సభ్యులను (మామిస్లు ముస్లింలీగు అధిపత్యాన్ని ధిక్కరిస్తున్నారు కాబట్టి) ముస్లింలీగు ప్రజలనే పరిపాలిస్తారా లేవు అయన పాకిస్థాన్ కలఫలస్థేమటుకు తన వాళ్లు హింగువులను పాలించారా? అందువల్ల లీగు కుశ్శంకలవల్ల మన దేశాభ్యుదయం యెన్నటికీ ఆగదు.

పట్టణ వార్తలు

కార్పొరేషను ఛీఫు వడ్రగృహాములు డెయిర్లు ఇనస్పెక్టరుగారు తణికీ చేసి పెచ్చుకొని, దాని ప్రక్కనున్న స్థలం మరికొంతి చేర్చుకొనుట కనుమతించిరి.

త్యాగరాయనగరంలో పారుల్లా వీధికి రూ 7,220 ఖర్చుతో సుబలు చేయించుటకును, స్ట్రీట్లుషీట్లు రోడ్డునకు పాఫీ మూమ్మరుగోడు అని పేరిడుటకును టవును ప్లానింగు కమిటీ వారంగీకరించిరి.

కిరసనాయిలు

మదరాసులో ఎలక్ట్రిసిటీ లేని యిండ్లవారు, బిడ్డల చదువుకొరకు, జబ్బువారి కొరకు, ఎక్కువజనం వున్నా అధికంగా కిరసనాయిలు రేషను ఆసిస్టెంటు రేషనింగు ఆఫీసరుకి దరఖాస్తు పెట్టుకుంటే యిస్తారని, అధికారులు ప్రకటించిరి

ఓటరుల జాబితా

మదరాసు, ఆగస్టు 1 కాంగ్రెసు ప్రచారకుల కళ్ళ నిన్న సాయంకాలం మదరాసు మహాజనసభయందు జరిగిన పుడు ప్రచారకులను యింటింటికి పంపి, ఆస్థులను వారందరు జాబితాలో చేరునట్లు ప్రోత్సహింప నిశ్చయించబడెను. ఆక్షేపణలు తెలుపుకొనుటకు వ్యవధిచాలదు కనుక పక్షము దినములయిన వ్యవధి ఒసంగమని ప్రభుత్వంవారిని కోరుటకు ఒక రాయబారవర్గం నిర్ణయింపబడెను.

విద్యావిధాన విమర్శ

మేయరు రాధాకృష్ణపిళ్ళగారు నిన్న సాయంకాలం సైదాపేట టీచర్సు కాలేజి యందు ఇంగ్లీషుశాఖలో ఉపన్యసించుచు, కార్పొరేషను స్థాపింపనున్న కాలేజి జయప్రదముగ కొనసాగగలదని చెప్పిరి ప్రాథమిక విద్య నిర్బంధంగా నేర్పుటకు చట్టం కలదుగాని, మదరాసులో అది సరిగా అమలు జరుగలేదు సుమారు 30,000 మంది బిడ్డలు విద్యలేకుండా యున్నారు. ఇంకా 100 బడులు స్థాపించినచో వారికి సరిపోవును. ప్రభుత్వంవారు తగిన సహాయం చేయలేదు. వారి సహాయం వుంటే, 8 వ తరగతి వరకు నిర్బంధం చేయవచ్చునిరి.

ఆటస్థలాలు

మదరాసు ప్రభుత్వోద్యోగులవారు స్థానిక సంస్థలకు పంపిన ఆర్డరులో యిట్లు గలదు —

విద్యాసంస్థలందు బాలుర వ్యాయామంకొరకు ఆట స్థలాలను రేషర్వాటు చేయుట చాల అవసరంగా ఎంచబడెను. ప్రాథమిక పాఠశాలలు కొన్ని రోడ్డు మీదనే ద్వారాలు కలిగి ఏ మాత్రం స్థలం లేక యున్నవి అట్టివి పేరే ప్రాకారం గల యిండ్లకు మార్చాలి. స్థానిక సంస్థలన్నియు వీలగునంత స్థలం తమ పాఠశాలల ఆటస్థలంగా ప్రత్యేకించి యుంచాలి ఆ స్థలాలు బక్కికి చేయవలసుండాలి. నాలుగైదుబడులకు కలిపి ఒక పెద్దస్థలం చేరువలో మన్నా ఉంచవచ్చును. బోర్డులును, కలక్టరులును తమ ప్రాంతాల నున్న ఖాళీ స్థలాలను ఎంచియుంచి, జిల్లావిద్యాశాఖాధికారితో సంప్రదించి, బడుల కొసంగవలెను.

మదరాసు సెంట్రలుస్టేషను ఎదురుగా నున్న బసుస్టాండు పెద్దదిచేయుటకు, సంబకు చెట్టిగారు రూ 7000 యిచ్చిరి.

ఆంధ్ర వాణిజ్యసంఘం గౌరవ కార్యదర్శిగ టి. వి ఎతిరాజులు చెట్టి వి. ఎ. గారును, జాయింటు సెక్రటరీగా వి. ఆదిశేషుగారు, కోశాధికారిగ ఎస్. వెంకటరంగం చెట్టిగార్లు ఎన్నుకొనబడిరి.

ఓటరుల జాబితా

మదరాసు నగరంలోని ఓటరుల జాబితాలో లోపాలుండవచ్చును. అర్హులగు ప్రతిఓటరు తనపేరు జాబితాలో నుండునట్లు చూచుకోవాలి. అపుడుగాని నిజమగు ప్రజాస్వాతిత్ర్యం లభించదు. కనుక ప్రతివారు రెప్పను భవనాలకుపోయి, తమ పేరులేకుంటే, ఆగస్టు 7 తేదీలోగా ఆక్షేపణలు తగు ఫారములో పూర్తిచేసి, కమిషనరుగారికి దాఖలుచేయాలి.

అని మదరాసు మేయరు రాధాకృష్ణపిళ్లెగారు విన్నవించుచున్నారు.

సి. ఎస్ సుబ్బరంగ మదల్యారుగారును అట్లే ప్రకటించిరి.

శ్రీయుతులు గ్రాన్సిస్, జగత్పతి, శ్రీరాములు, రామసుబ్బుగారలు స్వాగతమిచ్చారు శ్రీ ఎం. రామలింగారెడ్డిగారు కార్యదర్శి నివేదికను సమర్పించారు. శ్రీ మాగంటి బాపినీడుగారు ప్రారంభ ప్రసంగాన్ని చేస్తూ విద్యార్థులు నిర్మాణ కార్యక్రమం దీక్ష పూనాలని తెలుగు భాష, తెలుగు పత్రికలూ అంటే శ్రద్ధవహించాలనీ చెప్పారు

ప్రకాశంగారు ముగింపు మాటల్లో ఆంగ్లము యీనాడు యెంతకు పనికి బడినది అంతర్వీక్షణ చేసుకోవాలనీ, రాజ్యాలు ఏలిన ఆఖరు రాజులు తెలుగువారవటం వల్ల ఆ అహంకారంనంచి బయటపడలేక పోయారేమని తాయనకుంటామనీ, విద్యార్థులు ఈవిషయాన్ని పరిశీలించాలనీ చెప్పారు

శ్రీ ఎస్ వి ఎస్ శాస్త్రిగారిమందన వాచకంతో సభరుగిసినది.

వార్తావళి

నంద్యాలకోట్టూరులో తాలూకా కాంగ్రెసు అసెంబ్లీ బర్దుల నారాయణగారి అధ్యక్షతను జూలై 25 న జరిగింది. దామగుంట్ల రెడ్డి మరమ్మత్తుకూ తాడిపాడి గ్రామం కి. సి కెనాలు రూములు పేరుకూ ఆందోళన సాగించడానికి నిర్ణయించారు.

ఇందులూరు కోఆపరేటివ్ స్టోర్సు సర్వసమావేశం ఏలూరు శ్రీ బాబురెడ్డిగారి అధ్యక్షతను జూలై 26 న జరిగినది. ఇందులూరు కోఆపరేటివ్ స్టోర్సు 'ఏ' క్లాసు లిస్టులోచేర్చి గుడ్డిపు ఎక్కువగా సరఫరా చేయాలని అధికారులను కోరారు

గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెసు ప్రచారకదళంవారు పొన్నికల్లు, తాడికొండ లాము మొదలయిన గ్రామాల్లో సంచారంచేసి కాంగ్రెసు జరిపిన పోరాటాలపుగూర్చి, రైతాంగం కాంగ్రెసును బలపరచవలసిన ఆవశ్యకతనుగూర్చి తెలియజెప్పారు

సత్తెనపల్లి హైస్కూలు విద్యార్థి కాంగ్రెసు సర్వసమావేశం దరువూరు వీరయ్యగారి అత్యక్షతను జూలై 24 న జరిగింది. జి. వెన్నకేశవ రెడ్డిగారు అధ్యక్షులుగా, బి. ఎల్లమందగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

పల్లె భాపురంలో గ్రామవైతు కాంగ్రెసు, యువజన కాంగ్రెసువాదులు వనభోజన పారశాలను స్వారంభించి నడుపుచూన్నారు.

జాల్నా ఆంధ్రహాస్టల్ సభ్యుల సమావేశం జూలై 24 న డి. సాభాగ్యారావుగారి అధ్యక్షతను జరిగింది. వి. వి. ఎస్. శాస్త్రిగారు జనరల్ మేనేజరుగా ఎన్నిక అయినారు

తాడేశ్వరంకోఆపరేటివ్ లోన్ అండ్ సేల్ సొసైటీడైరెక్టర్లఎన్నిక జూలై 23 నే జరిగినది. యేలేటి బులిరాజుగారు ప్రెసిడెంటుగారూ, పెనుమర్తి పాపారావుగారు కార్యదర్శిగానూ డైరెక్టర్ల వర్గం ఎన్నిక అయినది.

సామర్లకోట బట్టలవర్తకులు. జులై 27 న కంచర్ల వెంకటస్వామి గుప్తగారి అధ్యక్షతను సమావేశమై, సామర్లకోట బట్టలవర్తకుల సంఘం స్థాపించారు.

నందిగామలో ఆకెళ్ల లక్ష్మీనరసింహమూర్తి, కొమరగిరి శేషగిరిరావు, పరసా నరసింహారావు, మేపిండ్రావు కమలాకర గాంధిగార్లు మీద గత స్వాతంత్ర్యదినోత్సవసందర్భంలో దాఖలైన కేసును కొట్టేశారు.

చీరాలలోని పద్మశాలీ కులసంస్కరణ సభవారు నందం రామారావుగారి అధ్యక్షతను సభ జరిపి, మద్యపాన నిషేధతీర్మానం చేశారు.

కడపలో జులై 27 న పి. రాఘవరెడ్డి (జిల్లాబోర్డు ప్రెసిడెంటు) గారి అధ్యక్షతను ఆర్. వి. శ్రీరాములు (కవి) గారికి సన్మానం జరిగింది.

దెజవాడ త్రిలింగ విద్యాపీఠంలో పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారి అధ్యక్షతను జరిగినసభలో మధురకవి నాళం కృష్ణారావుగారు కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు

నెహ్రూవారం

ఆగస్టు ఒకటినుంచి 9 వరకు విద్యార్థులు నెహ్రూవారంగా పరిగణించి ఉత్సవం జరుపాలని ఆలిండియా స్టూడెంట్స్ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి యస్. వి. యస్. ప్రసాదరావుగారు విజ్ఞాపన చేస్తున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 31

వేరుసెనగ ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషీనుపప్పు డిటో ఆఫీసువెం 75-0-0. వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి చెక్కురకం స్టారులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) రు 164-0-0 165-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 20-12-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0 : రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0 : ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగలది 195-0-0 వర్కెర. కాస్టురు 52-6-1 53-0-4

బంగారు వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (పిల్లరరర) 53-12-0 పెట్లా బంగారు తులం 78 8-0. పీమవెండి తులము 100-కి (రెవ) 137-8-0 తులం వెండి 1-కి 1-6-6.

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు - నం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం కొప్పిన్ (5 పౌ) 19-0-0. 80 నెం, ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 32-8-0

లండన్ వెండి మార్కెటు

లండన్, జూలై 31:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను. నిన్నటి ధర నేటి ధర

హాజరు	25⅛	25⅛
వాయిదా	25⅛	25⅛

బంగారు

నున్నతమైన బంగారుకడ్డీలు ఔన్సు 1-కి హాజరు పౌ. 8-12-3 పౌ 8-12 3.

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జూలై31

వేరుసెనగలు కొరోమాండల్ పప్పు - ఇండియా, తూర్పుకోస్తా నడుకు టన్ను 1 కి నామకం

నిన్నటిధర	నేటి ధర
పౌ. 36-0-0	పౌ 36 0-0

పిటో పశ్చిమకోస్తా నడుకు టన్ను 1 కి నామకం

పౌ. 36-0-0	పౌ 36 0-0-

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జూలై 31

న్యూయార్కు దూది; అక్టోబరు 22 86/22 86 డిసెంబరు 22.87 / 22.87 జనవరి 22 84 / 22.84 మార్చి 22.88 / 22.88 మే 22 84/ 22.84 జూలై 22.56/22.56 అక్టోబరు 21.98/ 21 98 డిసెంబరు 21 95 / 21.98

జనవరి	—	—
మిడ్లింగ్ హాజరు		23.30
అక్టోబరు (గరిష్టధర)		22 90
(కనిష్టధర)		22 86

అక్టోబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	22 88
నిన్న ..	22 83
నేటిముగింపు వెం	22 86
నిన్న ..	22 85

కర్నూలు

కేమలింగ్ సలహా సంఘ సమావేశం జులై 27 న వి స్వామిగారి అధ్యక్షతను జరిగింది కేమలింగ్ స్కూలులో గోధుమలకు గిరాకీ లేనందు, గూడాయి ప్రస్తుతం ఇస్తున్న దాని కన్న హెచ్చుగా ఇవ్వాలని తీర్మానించారు

మదరాసు రేడియో

ఆగస్టు 3 శుక్రవారం

(వి యు. యం 211 మీ.) ఉ॥ 8.30; మ॥ 2-30 ఏ లక్ష్మి మ॥ 1-0 మహిళామండలి. మ॥ 2-10; సా॥ 7.15 టి యస్ విశ్వనాథన్. సా॥ 4.30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5.30 యస్ ఆర్. వెంకటేశన్. రా॥ 8.0 దేశసాహితి సౌంపు వీరపదాలు - కే రామకోటీశ్వరరావు ప్రసంగం. రా॥ 8.15 తమిళనాటకం రా॥ 10.0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 7.0 రసతరంగిణి 7 15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-30 ఫిడేలు వ్యయం

* * * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 పి కే. శారదామణి సా॥ 6.0; రా॥ 8.0 యస్. ఆర్. నటరాజుగారపరిపాలై (నాగస్వరం) రా॥ 8-45 టి ని రామకృష్ణన్ రా॥ 10.0 తిరుచినాపల్లి ఆర్కెస్ట్రా.

RIMI PRODUCTS ప్రొడక్టులు

వైద్యులకు సహాయకారిగా నుండి రోగులకు గుణము కలిగించును.

అమియోపిల్ · పాండురోగమునకు (రక్తక్షీణతకు) నిస్సత్తువునకు అమోఘమైన మందు. ధర 20 బిళ్లలు రు 14

కలోకిల్ · అన్నివిధములైన నొప్పులకు దివ్యౌషధము. అజీర్ణపు కడుపునొప్పులను, గుండెనొప్పులను, తలనొప్పిని, వార్శ్వపునొప్పులను తగ్గించును. బహిష్టు నొప్పులు (ముట్టుకుట్టు) కూడా వెంటనే తగ్గించును. ధర 12 బిళ్లలు అ 8

పి. ఎస్. ఆర్. 3 బలమునకు, రాతపుష్టికి, కామశక్తికి యుక్తమైనమందు. వీర్యమును వృద్ధిపఱచి ఎల్లరకును దాంపత్య జీవితానందము కలిగించును ఇది పురుషులకుమాత్రమే. ధర25బిళ్లలురు5/-

పైరెక్సిల్ · మలేరియా జ్వరమునకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. ఆరంభదశలో నున్న బోదజ్వరమును మిగత అన్నిజ్వరాదులను (పైరెయిడ్ తప్ప)నివారించుఔషధము ధర10 బిళ్లలుఅ10

వివరములు, యేజన్సీషరతులు మాన్యుఫాక్చరర్లనుండి తెలిసికొనవచ్చును

THE RESEARCH INDIAN MEDICAL INSTITUTE, LTD.,
103, Armenian St., G. T, Madras.

విజయసిందూరము (రిజిస్టరు)

స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.

తులము రు 4-0-0.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ హాడ్డాపేసు-ఏలూరు.

ప్రశస్తమైనది అతనికితగినది

అతని ఆరోగ్యము, సౌఖ్యము స్థిరపరచుటకు

లాక్టోజన్

వాడుము. లాక్టోజన్ ఆరోగ్యప్రదమైన చనుబాలకు తరువాత ప్రశస్తాహారముగా నుండునట్లు శాస్త్రీయ పద్ధతులపై తయారుచేయబడినది. శీఘ్రముగా యెదిగెడు పసిబిడ్డకు అవసరమైన పోషణద్రవ్యములు సమమైన పాళ్ళలో నీనియం దుండును. మంచి ఆరోగ్యముగా నున్న, బిడ్డకు గట్టి యెముకలు, మంచి దంతములు, సంతోషమైన మనఃప్రవృత్తి యేర్పడును లాక్టోజన్‌తో మొదటినుండి బిడ్డలు పెరుగుతారు.

మీ బిడ్డ సంగతి యేమిటి? అతనికి యిస్తున్న ఆహారం సరిపడుతున్నదా? మీకు పూర్తిగా తృప్తికరంగా లేకపోతే, వెంటనే లాక్టోజన్ ఆహారము ప్రారంభించుము.

"లాక్టోజన్ మదర్ బుక్"లో గర్భిణులకు, బాలింతలకు మంచి సలహాలు యివ్వబడినవి. 4 అణాలు ఒళ్ళలు పంపి ఒక పోస్టుకార్డు దీనవ అడ్రెసునుండి తెప్పించుకోండి.

నెజిల్సు, పోస్టు బాక్సు 180, మదరాసు.

PS—NL—1

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.